# సీమ వార్త
తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 శనివారం 14 మార్చి 2026


### రాజ్య పర్యటన లో "రాజు "

# గేరు మార్చి, స్పీడ్ పెంచి..!!

.....అలుపెరుగని పర్యటనలు.తాగునీటి సమస్యల పరిష్కారమే లక్ష్యాలు

....మడకశిరలో మండుటెండలో ఎమ్మెల్యే బైకుపై సుడిగాలి పర్యటనలు

.... ప్రజలతో మమేకంసమస్యలకు తక్షణ పరిష్కారం.



మడకశిర మార్చి 13 సీమ వార్త.

శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు , నియోజకవర్గవ్యాప్తంగా అలుపెరుగని పర్యటనలు బైకుపై చేస్తున్నారు. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే నియోజకవర్గ పర్యటనలు నిర్వహిస్తున్నారు. వరుసగా 3వరోజు ఎమ్మెల్యే పర్యటన నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలంలో కొనసాగింది. గుడిబండ మండలంలోని హిరెతుర్పి, హెరెతుర్పి గొల్లహట్టి, కరికేరా, బంజూలబండ, బంబూలబండ ఎస్సీ కాలనీ, బూదిపల్లి తండా, కల్లురోప్పం, కేకతి, మైనిగానిపల్లి, రాళ్లపల్లి, రాళ్లపల్లి ఎస్సీ కాలనీల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి ప్రాంతాల్లో నీటి సరఫరా పరిస్థితులపై ఆరా తీశారు. నీటి సరఫరా విషయంలో నెలకొన్న పలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే వాటిపై తక్షణమే స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించారు. నీటి సమస్యలేని మడకశిర - మిగతా3లో

## "సేనాని" వెంట కొత్త

# జన "సైన్యం"!



వ్యూహాత్మకంగా పార్టీ బలోపేతానికి సేనాని కదలిక.
తేనెతోట్టెను కదిలించకుండా వ్యూహాత్మకంగా అడుగులు ముందుకు.
క్షేత్రస్థాయిలో పొత్తుల సిగపట్లు లేకుండా సమన్వయానికి యత్నం.
మూడు పార్టీల కలగూరగంపలో ఇమరడం కష్టమే అంటున్న పరిశీలకులు.
నాయకుల దృష్టిలో కూటమి, క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు గూటము.
కార్యకర్తల అభిప్రాయం తీసుకునే ఉనికికే ముప్పని తెలుసుకున్న సేనాని.
మెల్లమెల్లగా జనంలోకి అడుగులు--- ప్రమాద హెచ్చరికలు చేస్తున్న వైకాపా.
అనంతలో.....వరుణ్..సత్య సాయి జిల్లా కీలకం గా "చిలకం"
సభ్యత్వ నమోదులో... కాయగూరల లక్ష్మీపతి, అంకె ఈశ్వర్, వాసగిరి మణికంఠ, లాయర్ జయరాం రెడ్డి... పత్తి చంద్రశేఖర్, భైరవ ప్రసాద్, ఆకుల ఉమేష్ తీవ్ర కృషి.









( అనంతపురం డెస్క్ -- సీమ వార్త):

పార్టీ పటిష్టత విషయంలో అధినేత ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, స్వయంప్రతిపత్తి కోల్పోతున్నారని వేలాదిమంది జనసేన పార్టీ కీలక నేతలు, కార్యకర్తలు ఆవేదన చెందుతున్న తరుణంలో అధినేత పార్టీ బలోపేతానికి ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా హుందాగా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ప్రస్తుతానికి సభ్యత్వ నమోదు పేరుతో క్రియాశీలకంగా అడుగులు ముందుకు వేస్తున్నారు.పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని - మిగతా3లో





# ఓ రైతన్నా...

# మీ సేవలకు మా సెల్యూట్..!!

.....రైతన్న సేవలో మనకూటమి ప్రభుత్వం

....ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన ప్రకారం రైతులకు రూ.20వేలు.

....అన్నం పెట్టే రైతన్న శ్రమ విలువ వెలకట్టలేనిది

....44348 రైతుల ఖాతాకు రూ.26.10 కోట్లు చెక్ ను ఎమ్మెల్యే జెసి ఆర్డిఓ చేతుల మీదుగా విడుదల.

...పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



బుక్క పట్నం మార్చి 13 సీమ వార్త.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజవర్గంలోని బుక్కపట్నం మండల కేంద్రంలో శుక్రవారం అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ 3విడత ద్వారా రైతుల ఖాతాల్లో రూ.6 వేలు జమ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, జేసి మంత్రి మౌర్య భరద్వాజ్,ఆర్డీఓ సువర్ణ ,జిల్లా వ్యవసాయాధికారి కృష్ణయ్య , మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాదికి 20 వేల చొప్పున అన్నదాత సుఖీభవ పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రైతుల ఖాతాలో మూడు విడుతలుగా రాష్ట్ర వ్యాప్తంగా 46,85,838 మందికి రూ.6600 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో 44 348 మంది రైతులకు 26. 10 కోట్లు వారి - మిగతా3లో

# చంద్రన్న వచ్చాకే....

# కరవు నేలపై నీరు పారింది!

....సబ్సిడీలు, ప్రోత్సాహకాలు లేకుండా రైతు సాగు చేసే రోజులు రావాలి

....అన్నదాత సుఖీభవ 3వ విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

...కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

....అన్నదాత సుఖీభవ 3వ విడుత కింత రైతుల ఖాతాల్లో రూ.6వేల జమ

....రాప్తాడు నియోజకవర్గంలో 51,500మంది రైతులకు రూ.30.90కోట్ల చెక్కు అందజేత

....పీఏబీఆర్ కుడి కాలువకు అదనంగా ఒక టీఎంసీ నీరు కేటాయించాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి



# ప్రకృతి వ్యవసాయంతోనే... భూమికి సంపూర్ణ ఆరోగ్యం

**.... ఎంపీడీవో కమలా భాయ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు.**

**గోరంట్ల మార్చి 13 సీమ వార్త:** గోరంట్ల మండల ఎంపీడీఓ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి వెలుగు సిబ్బంది మరియు వివోఏలు హాజరయ్యారు. సమావేశంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ప్రాముఖ్యత, రైతులకు దాని ద్వారా కలిగే ప్రయోజనాలు, అలాగే గ్రామ స్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని ఎలా విస్తరించాలి అనే అంశాలపై విస్తృతంగా చర్చించడం జరిగింది.ఎంపీడీవో మాట్లాడుతూ రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించడం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని, పంటల దిగుబడులు కూడా మెరుగ్గా ఉంటాయని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయం ద్వారా తక్కువ ఖర్చుతో సాగు చేయవచ్చని, దీని ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి కూడా మెరుగుపడే అవకాశాలు ఉన్నాయని వివరించారు.ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం సిబ్బంది మరియు సి సి లు వివో లకు గ్రామాల్లో రైతులకు ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వడం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, అలాగే రైతులను ఈ విధానంపై ఆసక్తి కలిగించేలా పనిచేయాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత గురించి వివరించి, గ్రామస్థాయిలో ఈ విధానాన్ని మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే ఈ సమావేశంలో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన విషయాలపై సిబ్బంది ప్రత్యేకంగా శిక్షణ (ట్రైనింగ్) కూడా ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, రైతులకు ఇవ్వాల్సిన మార్గదర్శకాలు మరియు గ్రామ స్థాయిలో ఎలా అమలు చేయాలి అనే అంశాలపై వారికి వివరంగా అవగాహన కల్పించారు.ఈ సమావేశం ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా అభివృద్ధి చేయడం, గ్రామస్థాయిలో రైతులకు సహాయం అందించడం లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



# అన్నదాతను అవమాన పరుస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు.

**:-మీకు రైతుల సంక్షేమము మీద చిత్తశుద్ధి ఉంటే దేశ వ్యాప్తంగా ఉన్న రైతు రుణాలు మాఫీ చేయండి.**


**:-అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల వలన ఏం ప్రయోజనం చెప్పాలి. డా. పోతుల నాగరాజు డిమాండ్**

**:-రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర లేదు,**

**:-రైతు కొనుగోలు చేసే ప్రతి దానిపై రెట్టింపు టాక్స్ వసూల్ చేస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు.**

**:-దేశంలో దోపిడీకి గురి అవుతుంది, అప్పులకు, అవమానాలకు, గురి అవుతూ చివరికి ఆత్మహత్యలకు బలి అవుతుంది రైతులే.**

**అనంతపురం మార్చి 13 సీమవార్త:** దేశంలో పాలకుల అనాలోచిత నిర్ణయాల వలన రైతులు అన్ని విధాలుగా నష్ట పోతున్నారు, మార్కెట్ లో రైతు కొనుగోలు చేసే ప్రతి వస్తువు మీద విపరీతమైన టాక్స్ లు వసూల్ చేస్తున్నారు, డీజిల్, పెట్రోల్ పైన ఒక లీటర్కు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు 70 రూపాయలకు పైబడి అధికంగా వసూలు చేస్తున్నారు. అలాగే ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పరికరాలు, ఇలా ప్రతి దానిపై టాక్స్ లు అధికంగా విధించి రైతుకు ఆర్థిక భారం మోపు తున్నారు.



మరొక వైపు రైతు పండించే పంటలకు కమిషన్లు వసూలు చేస్తూ, పండ్ల తోట రైతు లను వంద కిలోలకు పది కిలోలు ఉచితంగా ఇస్తేనే మార్కెట్ లలో పంటను అమ్ముకొనే పరిస్థితి ఉంది. ఇలా రైతు ను నిలువు దోపిడీ కి గురి చేస్తూ మరొక వైపు సుఖీభవ పేరుతో మీరు ఇచ్చే ఆరు వేల రూపాయలకు రైతు జీవితం మారిపోయింది అనే విదంగా పెద్ద పెద్ద పేపర్ ప్రకటనలు ఇచ్చి రైతు ను అవమాన పరుస్తున్నారన్నారు. ఈ పథకాలు కాదు రైతు కు కావాల్సింది. రైతు పండించే పంటలకు గిట్టుబాటు ధర, మార్కెట్ లో రైతు కొనుగోలు చేసే ప్రతి వస్తువు మీద అంటే వ్యవసాయం కోసం ఉపయోగించే వాటికి ఎలాంటి టాక్స్ లేకుండా, రైతు వ్యవసాయ యంత్రాల కోసం వాడే డిజిల్, పెట్రోల్ లపై సబ్సిడీ ఇవ్వండి, రైతులు తీసుకోనే పంట రుణాలపైన పావలా వడ్డీ మాత్రమే వసూల్ చేయండి, దేశ వ్యాప్తంగా ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయండి. పండ్ల తోట ల రైతు లకు విపత్తు సమయంలో ఎకరాకు ఒక లక్ష రూపాయలు నష్ట పరిహారం ఇవ్వండి. రైతు బజారు లలోను, మార్కెట్ లలోను వసూల్ చేస్తున్న కమిషన్ రద్దు చేయండి. దళారులను నివారించి ప్రభుత్వమే కొనుగోలు చేసే విధానం అమలు చేయండి. అంతే గాని మీ రాజకీయ ప్రచారం కోసం రైతును బలి చేయవద్దు అని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి,. వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలను డిమాండ్ చేశారు.

# జమియత్ ఉలమా సేవలు...ఆదర్శనీయం.

**... రంజాన్ కానుకగా 800 ల కుటుంబాలకు నిత్యవసరాలు పంపిణీ.**

**..... కమిటీ అధ్యక్షులు మౌలామా షఫీవుల, జిల్లా ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్లా ఆధ్వర్యంలో కార్యక్రమాలు.**





**గోరంట్ల మార్చి 13 సీమ వార్త:** గోరంట్ల జమియత్ ఉలమా ఎ హింద్ కమిటీ ఆధ్వర్యంలో గోరంట్ల మండలంలోని కులమతాలకు అతీతంగా 800 నిరుపేద కుటుంబాలకు ఉచితంగా రంజాన్ రేషన్ పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. రంజాన్ సందర్భంగా గోరంట్ల జమియత్ ఉలమా ఎ హింద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ సంస్థ 100 సంవత్సరాల పైన చరిత్ర కలిగినదని, భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, అప్పటి నుంచి ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు, అదేవిధంగా గోరంట్ల జమియత్ ఉలమా శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పవిత్ర రంజాన్ మాసంలో కులమతాలకు అతీతంగా 800 నిరుపేద కుటుంబాలకు రంజాన్ రేషన్ కిట్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఇందులో 5 కేజీల సన్న బియ్యం, 1 లీటర్ నూనే ప్యాకెట్, 1కేజి గోధుమ పిండి, 1కేజి చక్కెర, 1కేజి సేమియాలు, 1/2 కేజీ పప్పు, మరియు మసాలా దినుసుల ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

అదేవిధంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగకు కావలసిన నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన జమియత్ ఉలమా గోరంట్ల కమిటీ మన గోరంట్ల లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం చూసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల జమియత్ ఉలమా కమిటీ అధ్యక్షులు మౌలానా షఫివుల్లా, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు మౌలానా అబ్దుల్లా, సెక్రటరీ రియాజ్, జాయింట్ సెక్రటరీ ముక్తియార్, ట్రెజరర్ మునాఫ్, మౌలానా ముజీబ్ రహ్మాన్, మౌలానా ముజీబుల్లా, హాఫిజ్ జావీద్, మౌలానా షాకీర్, మౌలానా ఖుద్రతుల్లా, మౌలానా షర్ఫుద్దీన్, కలీముల్లా, హారున్, ఆరిఫ్, ఇనాయతుల్లా, నబీ సాబ్, సైఫుల్లా, ఇసాక్, ముస్తఫా, సల్మాన్, ఖాలిద్ మరియు కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# పది పరీక్షలకు ఏర్పాట్లు సర్వం సిద్ధం.

**.... ఈ నెల 16 నుంచి 10 పరీక్షలు ప్రారంభం.. ఉదయం 8:30 కే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరాలి.**

**.... పలు సెంటర్లను పరిశీలించిన విద్యాశాఖ అధికారి గోపాల్.**

**గోరంట్ల మార్చి 13 సీమ వార్త:** ఈ నెల 16 నుంచి పదవ తరగతి పరీక్ష లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి గోపాల్, జాన్ రెడ్డప్ప లు పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించి ఏర్పాటుపై ఆరా తీశారు. ఇందులో భాగంగా పరీక్ష కేంద్రాల్లో నీటి వసతి, ఫర్నిచర్, ఫ్యాన్లు, లైట్లు, బాత్రూమ్స్ వంటి సౌకర్యాలపై ఆరా తీస్తూ పరిశీలించారు.పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా 48 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు.గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలుర్ హై స్కూల్, ప్రభుత్వ ఉర్దూ హై స్కూల్, శ్రీ చైతన్య ప్రైవేట్ స్కూల్, వివేకానంద పాఠశాలలో 986 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు.పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ఆయా స్కూలు ప్రాంతంలో 144 సెక్షన్ లో అమలు అవుతాయని, పరీక్షలకు హాజరై విద్యార్థులు ఉదయం 8:30 గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా పగడ్బందీగా జరిగేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు ఎంఈఓ భోపాల్, జాన్ రెడ్డప్ప లు తెలిపారు.



## హరీష్ స్కూల్లో ఘనంగా సరస్వతీ పూజలి





**కదిరి మారుతి 13 సీమ వార్త:** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో శు క్రవారం ప్రిన్సిపాల్ ఎం.ఎస్ కిరణ్ ఆధ్వర్యంలో సరస్వతీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుండి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతాయని, పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ ఆ సరస్వతీ దేవి ఆశీస్సులు లభించి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. అదేవిధంగా పరీక్షలు రాసే ప్రతి విద్యార్థికి ఆయన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం పూజారి శివశంకర్ శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చి విజయీభవ అంటూ ఆశీర్వదించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా కవియిత్రి మొల్ల జయంతి వేడుకలు.



**పెనుకొండ మార్చి 13 సీమవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిన కవియిత్రి మొల్ల జయంతి వేడుకలు శుక్రవారం పష్టణంలోని తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవి మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో అర్బన్ కన్వీనర్ శ్రీరాములు మాట్లాడుతూ సులభమైన తెలుగు భాషలో కవియిత్రి మొల్ల రామాయణం రచించి తెలుగు సాహిత్యానికి వన్నె తెచ్చిన మహోన్నత వ్యక్తని కొనియాడారు.అనంతరం తెలుగు సాహిత్యానికి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ప్రభంజన్ స్వామి, చెంద్రాయుడు, నంజుండ, అంజనేయులు, రాము,పులగూర శ్రీనివాసులు,జనసేన శ్రీదేవి,బీజేపీ రామకృష్ణ, అమాన్,గంగన్న తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## దేవాలయాన్ని సందర్శించిన అధికారుల బృందం



**అమరాపురం మార్చి 13 సీమవార్త:** భారతదేశంలోని ప్రసిద్ధిగాంచిన హేమావతి గ్రామంలో వెలిసిన నొళంబ రాజుల కాలం నాటి హేంజేరు సిద్దేశ్వరస్వామి దేవాలయాన్ని ఉమ్మడి అనంతపురం జిల్లా కార్మిక శాఖ అధికారుల బృందం శుక్రవారం దేవాలయంలో అభిషేకం విశేష కార్యక్రమాలను నిర్వహించి స్వామిని దర్శించుకున్నారు. కార్మిక శాఖ క్యూటీ కమిషనర్ లక్ష్మీనరసయ్య , అసిస్టెంట్ కమిషనర్లు మరియు ఉమ్మడి జిల్లాలోని ఏడు మంది అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు స్వామి సేవలో పాల్గొని దర్శనాన్ని పొందారు. నోళంబుల కాలంనాటి శిల్పకళలను చూసి అబ్బురపడ్డారు. వీరితోపాటు నోలంబ వాడి గ్రంథ రచయిత మరియు చరిత్ర పరిశోధకులు సిద్దగిరి శ్రీనివాస్ హాజరై హేమావతి నోళంబుల చరిత్ర, సిద్దేశ్వర స్వామి. ఆలయసముదాయములోని దొడ్డేశ్వర, మల్లేశ్వర, విరూపాక్షేశ్వర ఆలయాల శిల్పకళను వివరించి, ఆలయ విశిష్టతను తెలియజేశారు. తరువాత మ్యూజియంను సందర్శించారు. సత్యసాయి జిల్లాలోని సహాయ కార్మిక శాఖ అధికారులు రమణా రెడ్డి, నరేష్ కుమార్, శేఖర్ బాబు లు పాల్గొన్నారు. ఇందులో పురావస్తుశాఖ మహేష్ తదితరు పాల్గొన్నారు

## ఘనంగా టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం జన్మదిన వేడుకలు



**మడకశిర మార్చి 13 సీమ వార్త** :తిరుమల తిరుపతి దేవస్థానం రోడ్ నెంబర్ జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. నాయి బ్రాహ్మణ సాధికారిక జిల్లా కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో పట్టణంలో శాంతరాం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ రామాంజనేయులు మాట్లాడుతూ టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం మరెన్నో జన్మదిన వేడుకలు నిర్వహించుకోవాలని తీసిన సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఆర్టీసీని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.. అధిక లగేజీతో ఆర్టీసీ బస్సుకు తీవ్ర నష్టం

**ఆ బస్సు లేకుంటే మడకశిర ప్రజల పరిస్థితి అధోగతే**



**మడకశిర మార్చి 13 సీమ వార్త** మడకశిర విజయవాడ నైట్ సర్వీస్ హైటెక్ బస్సు నందు కార్గో లగేజ్ ఆ బస్సు కు కేటాయించిన 900కేజీలు మాత్రమే వేసుకోవాలి. అయితే దానికి విరుద్ధంగా ట్రాక్టర్ ఇంజిన్ టైర్లు , లారీ టైర్లు, మోటర్ బైక్ టూ వీలర్ టైర్లు దాదాపుగా మూడు టన్నులు లగేజీని కార్గో లో బుక్ చేసి ఆ హైటెక్ బస్సు టాప్ పైన వేసుకుని విజయవాడ నుండి మడకశిర కు రావడం ప్రతిరోజు జరుగుతుంది. ఇలా దానికి కేటాయించిన 900 కేజీలు మినహాయించి ఎక్కువగా లగేజీ వేసుకుంటే ఆ బస్సు కు సస్పెన్షన్ పూర్తిగా దెబ్బతిని పోతుంది. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ముమ్మరంగా ఉన్నాయని భావించి ఆర్టీసీ ఉన్నత ఉన్నతాధికారులు ఇలా అధికంగా లగేజీలు వేసే విధానాన్ని కార్గో రూపంలో బస్సులు నాశనం చేసే విధంగా తయారవుతున్నారని దీనిని తక్షణమే ఇలాంటి బస్సులకు నిలిపి నిలుపుదల చేయాలని మడకశిర నియోజకవర్గం నుండి రెండు కొత్త బస్సులు మాత్రమే విజయవాడ రాజధానికి ఉన్నందున ఆర్టీసీ ఉన్నతాధికారులు ఇలా అధిక లగేజ్ కార్గో రూపంలో టాప్ ఫుల్ గా నింపే విధంగా ఉండకూడదని ఇలా బస్సు పైచేస్తే వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని తగిన మోతాదులో బస్సుల్లో కార్గో లగేజీలు వేయాలని ప్రయాణికులు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కోరేవాండ్లపల్లి హైస్కూల్లో సరస్వతి పూజ కార్యక్రమాలు.





**గోరంట్ల మార్చి 13 సీమ వార్త** :మండలంలోని కోరేవాండ్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో శుక్రవారం సరస్వతి పూజా కార్యక్రమాలు ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల లో హాజరై సరస్వతీ చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా తొమ్మిదవ తరగతి విద్యార్థుల కు బ్రిడ్జి కోర్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విక్రమ్, మాధవి లత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన సరస్వతీ దేవి అమ్మ వారి పూజావేడుకలు

**రొద్దం మార్చి 13(సీమవార్త):** మండలం లోని పెద్దమంతూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు పదవతరగతి విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ముజుఫర్ హుస్సేన్,ఆధ్వర్యంలో నిర్వహించిన సరస్వతీ దేవీ అమ్మవారి పూజా కార్యక్రమము అంగరంగ వైభోవంగా






జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి పచ్చని మామిడి తోరణాలు,అరటి దిమ్మలు, ఊహించని రీతిలో పూలతో అలంకా రణాలు, సరస్వతీ అమ్మ వారికి మంచి పట్టుచీరతో అలంకరించారు. అందులో భాగంగా సరస్వతీ దేవీ అమ్మవారికి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళ హారతి నీ పూజకు హాజరైనా ఉపాధ్యాయులు కు, మరియు విద్యార్థులు కు అందజేసి తీర్థప్రసాధాలు అందజేశారు. అదేవిధంగా పదవతరగతి మంచి ఫలితాలు రావాలని, పాఠశాల కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురా వాలని విద్యార్థులను పురోహితులు మరియు ప్రాధానోపాధ్యాయులు ముజుఫర్ హుస్సేన్, మరియు ఉపాధ్యాయా సిబ్బంది దీవనాలు అందజేశారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి హాజరయ్యారు.అలాగే విద్యార్థులు కు మిటాయిలు పంపిణీ జేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి పూజా కార్యక్రమం



**మడకశిర మార్చి 13 సీమ వార్త** :పట్టణంలోని పెనుగొండ రోడ్డు నాల్గవ వార్డ్ స్కూల్ శుక్రవారం విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి ఘనంగా సరస్వతీ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ప్రార్థనతో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని కష్టపడి చదివితే ఫలితం తప్పకుండా వస్తుందని విద్యార్థులందరూ కష్టపడి ఇష్టపడి విద్యను అభ్యసించి పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిఎస్ రామకృష్ణ వీణ , అలు అంకన , పద్మజా మేడం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి తెలుగు మహిళ కవిత్రి మొల్లమాంబ జయంతి కార్యక్రమం



**మడకశిర మార్చి 13 సీమ వార్త** తొలి తెలుగు మహిళ మల్లమాంబ జయంతి సందర్భంగా అనంతపురం కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన



సంఘం. మదనాపు పోతులయ్య ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జిల్లా రెవెన్యూ అధికారి .డిస్టిక్ బీసీ వెల్ఫేర్ అధికారులు ప్రజాప్రతినిధులు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు . అనంతపురం గ్రంధాల సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ రాష్ట్ర కటిక అభివృద్ధి సంక్షేమ చైర్మన్ హరి . పద్మశాలి అభివృద్ధి సంక్షేమ రాష్ట్ర డైరెక్టర్ పోతుల లక్ష్మీ నరసింహ, కుమ్మర శాలివాహన నాయకులు కె.వి రమణ కొనకొండ్ల ఆంజనేయులు రాచానపల్లి రామాంజనేయులు. రా చానపల్లి గోపాల్. సిండికేట్ నగర్ కిష్ట. రాంపురం హనుమంతు. పూజారి నాగరాజు. టైలర్ చంద్ర. బుక్కచెర్ల నాగరాజు భాను కోట నరసింహులు. టీచర్ ఓబుల్ పతి. రామాంజనేయులు. భానుకోట రామాంజనమ్మ. పంపనూరు గోపాల్. కోడిమిచెట్టెప్ప. ఇప్పేరు ఓబుల్ పతి . సంగమేష్. గూగూడు నాగలింగమయ్య. వెలుగొండ రవి. పాలు రామాంజనేయులు గుంతకల్ నారాయణస్వామి. తిప్పయ్య స్వామి. మరియు తదితర కుల బాంధవులు ముఖ్యంగా అనేకమంది బాలికలు పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

# కస్తూరిబా కష్టాలు తెలుసుకున్న రాజు.

....కరికేరా కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

....బాలికల వద్ద కూర్చుని వారి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

...కిచెన్ ను పరిశీలించి తగు జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచన

...విద్యార్థినులకు అదనపు స్నానపు గదుల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలకు ఆదేశాలు





**మడకశిర మార్చి 13 సీమ వార్త:** శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఎం.ఎస్.రాజు ఆకస్మిక పర్యటనలతో అధికారులు ఉలిక్కిపడుతున్నారు. ఎప్పుడు, ఏ సమయంలో ఏ ప్రాంతానికి వస్తారో తెలియక అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలంలో తాగునీటి సమస్యలను తెలుసుకునేందుకు బైకు పర్యటనకు వెళ్లిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఆకస్మికంగా కరికేరా కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. విద్యార్థినులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, వారిని దగ్గర కూర్చోబెట్టుకుని పాఠశాలలో పరిస్థితులపై ఆరా తీశారు. హాస్టల్ లో పరిశుభ్రత, నాణ్యమైన ఆహారం, వసతులు, విద్యాబోధన, తరగతి గదుల నిర్వహణ తదితర అంశాలన్నింటిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఈ సందర్భంగా హాస్టల్ వంటశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే...కఠిన చర్యలు తీసుకునేందుకు క్షణం కూడా ఆలోచించను అని హెచ్చరించారు. 220మంది విద్యార్థినులకు సరిపడా స్నానపు గదులు లేవు అనే సమస్య ఎమ్మెల్యే దృష్టికి రావడంతో దీనిపై ఎమ్మెల్యే స్పందించారు. తక్షణమే విద్యార్థినులకు సరిపడా స్నానపు గదులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థినులకు ఏ సమస్య వచ్చినా తనకు ఫోన్ ద్వారా, మెసేజ్ ద్వారా తెలియజేయాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు.

## గిరిజన గురుకులపాఠశాలలో 10 తరగతి విద్యార్థుల కు పరీక్షల కిట్స్.పంపిణీ, చేయించిన బత్తల వెంకటరమణ





**తనకల్లు, మర్చి 13 సీమ వార్త న్యూస్..**

కదిరి నియోజకవర్గం:- తనకల్లు మండలం మండల పరిధిలోని , C.G. ప్రాజెక్ట్ దగ్గర ఉన్న గిరిజన గురుకుల పాఠశాల(బాలికలు) నందు ఉన్న విద్యార్థుల కు సోమవారం నుంచి 10 తరగతి పరీక్షలు ఉన్నాయి అని వాళ్ళు పరీక్ష ల కిట్స్ పంపిణీ చేద్దాం అని నవీన్ , డా. బత్తల హరిప్రసాద్,వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (SEC) "రాయదుర్గం నియోజకవర్గ పరిశీలకులు, గారిని సంప్రదించగా వెంటనే స్వందించి, విద్యార్థులకు సంబంధించిన పరీక్షల కిట్స్ , మాజీ సర్పంచ్ .బత్తల వెంకటరమణ గారిచే విద్యార్థుల కు పంపిణీ చేయడం జరిగింది 70 మంది విద్యార్థులకు అట్టలు, పెన్నులు, లాంగ్ స్కెల్లు, పెన్సిల్స్ విద్యార్థులకు అందజేశారు..ఈ సందర్భంగా బత్తల హరిప్రసాద్ తండ్రి మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా బాగ చదివి మంచి మార్కులు పొందాలన్నారు.మేము అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటాం అందులో భాగంగా ఈ రోజు ఈ కార్యక్రమశీ నిర్వహించడం జరిగిందన్నారు. పేదరికం పారాదోలంటే చదువు ఒకటే మార్గం అని అన్నారు. కావున విద్యార్థులు బాగ చదువుకొని భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను ఎవరోదించాలని ఈ సందర్భంగా విద్యార్థులకుసూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో,గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సాధియసమరిన్, వైస్ ప్రిన్సిపాల్ శిరీష, పాఠశాల సిబ్బంది కొండప్ప, పారేష్ నాయక్, కాంట్రాక్టర్ బాబా ,కొక్కంటి క్రాస్ నవీన్, శీను, నారాయణరెడ్డి,రాజు, కిరణ్, మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాసకులకు విద్యాసామాగ్రి పంపిణీ..

**గాండ్లపెంట, మర్చి 13 సీమవార్త...**


అభ్యాసకులకు విద్యా సామాగ్రిని అందజేస్తున్న ఎంపీడీవో

ఈనెల 15వ తేదీన అక్షరాంధ్ర కేంద్రాల్లో జరగనున్న ఫైనల్ పరీక్షలకు అవసరమైన విద్యాసామాగ్రిని శుక్రవారం ఎంపీడీవో రామకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక వెలుగు కార్యాలయంలో అభ్యాసకుల సమావేశం జరిగింది. మండల వ్యాప్తంగా 191 అక్ష రాంధ్ర కేంద్రాల్లో 1906 మందికి ఈనెల 15న ఆదివారం అధికారులు తుది పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు అభ్యాసములకు అవసరమైన ప్రశ్నా పత్రాలు , పెన్నులు తదితర విద్యాసామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో పద్మనాభ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతమ్మ, సీసీలు షాకీర్, ప్రసాద్, నిర్మల యాని మేటర్లు, పలువురు అభ్యాసకులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఓబులేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులు పంపిణీ,



**గుంతకల్ మర్చి 13 సీమా వార్త** : అనంతపురం జిల్లా గుంతకల్ మండలం ములకలపెంట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, శుక్రవారం రోజున పదో తరగతి విద్యార్థులు స్థానిక పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక కసాపురం పోలీస్ స్టేషన్కు చెందిన కానిస్టేబుల్ ఓబులేష్ తన సొంత ఖర్చులతో సోమవారం రోజున పదవ తరగతి పబ్లిక్ పరీక్ష రాబోయే విద్యార్థులకు, ఎగ్జామ్స్ పాడ్, మరియు పెన్నులను, స్థానిక గుంతకల్ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ బాలముని చేతుల మీదుగా దాదాపుగా 65 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై బాలముని, కానిస్టేబుల్ ఓబులేష్ పదో తరగతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇన్ని రోజులు మీరు పడిన కష్టానికి తగిన ఫలితం పొందే కాలమాసన్నమైందని, పరీక్షా సమయంలో ఎటువంటి ఆలోచనలకు, ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా, పరీక్షలు బాగా రాసి విజయానికి తొలిమెట్టు ఈ పదవ తరగతి పరీక్షలని, అందరూ మంచి మార్కులతో విజయం సాధించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. మరి ముఖ్యంగా రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్నందువలన ప్రతి ఒక విద్యార్థి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళ ఆకలి తీర్చడం నా పూర్వజన్మ పుణ్యం



**లేపాక్షి సీమ వార్త:** లేపాక్షి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి సోమవారం పరీక్షలు నిమిత్తం వచ్చిన గర్భవతులకు రామామణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత, సామాజిక సేవకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ 80 మంది మహిళ లకు పౌష్టికాహారం అందించారు. ఆయన మాట్లాడుతూ తన తల్లి పేరిట మాతృమూర్తులకు భోజనం ఉచితంగా అందించడం తనకెంతో సంతోషంగా ఉందని, పూర్వజన్మ పుణ్యంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, రమా నందన్ మిత్రులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుల కు ఘనంగా సన్మానం



**మడకశిర మార్చి 13 సీమ వార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన డాక్టర్ శ్రీనివాస్ మూర్తిని శుక్రవారం ఘనంగా సన్మానించారు. కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ, గుండుమల మాజీ సర్పంచ చంద్రప్ప , మండల కన్వీనర్ నాగరాజు, రియల్ ఎస్టేట్ మంజునాథ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియచేసారు.

## విద్యార్థులు, ఉపాధ్యాయులు విజ్ఞాన యాత్ర



**లేపాక్షి సీమా వార్త :** విజ్ఞాన వినోద విహారయాత్ర లు పీఎంశ్రీ నిధుల ద్వారా విద్యార్థుల్లో విజ్ఞా నంతో పాటు వినోదాన్ని అందిస్తూ విద్యార్థుల జీవితా లలో, ఆనందోత్సా హాలను నింపి మధు రానుభూతులను నింపుతున్న పిఎం శ్రీ (ప్రధానమంత్రి స్కూ ల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, కాళస ముద్రం విద్యార్థులు 12, 13 తారీకులలో దాదాపు 300 మంది విద్యార్థులు నాలుగు బస్సుల్లో లేపాక్షి న్,పెనుగొండ ,పుట్టపర్తి సందర్శించి విజ్ఞా నంతో పాటు వినోదాన్ని పొందారు. నిరంతరం పాఠశా లలో పాఠాలతో కుస్తీపడే విద్యార్థులకు ఇలాంటి విజ్ఞాన విహారయాత్రలు చక్కని ఉపశమనంగా ఉండి వారిలో నూతన ఉత్సాహాన్ని నూతన ఉత్తేజాన్ని, మానసిక దృఢత్వాన్ని నింపుతున్నాయి. విద్యార్థులు, విద్యా ర్థులు పురాతన శిల్పకళ, సంస్కృతి, చరిత్ర, పురాణ ఇతిహాసాలను గురించి అవగాహన పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం ఆర్డిఓ

**పుట్టపర్తి మార్చి 13 సీమ వార్త.:**బాల్యవివాహాల రహిత జిల్లాగా సత్యసాయి జిల్లాను తీర్చిదిద్దుతామని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు. శుక్రవారం పుట్టపర్తి ఎంపీడీవో కార్యాలయం లో మహిళాభివృద్ధి మరియు సంక్షేమ శాఖలో అంతర్భాగమైన జిల్లా పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఒక్కరోజు బాల్య వివాహాల నిరోధక చట్టం , వాటి నియమ నిబంధనలు మరియు జీ ఓ 31 , 39 పైన పంచాయతీ కార్యదర్శులకు వార్డ్ అడ్మిన్ కార్యదర్శులకు మహిళా పోలీసులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సువర్ణ ఆర్డిఓ సువర్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం గ్రామస్థాయిలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, విలేజ్ రెవెన్యూ అధికారులు ,మహిళా పోలీసులు , వార్డు స్థాయిలో వార్డ్ అడ్మిన్ సెక్రెటరీ, బాల్యవివాహాల నిరోధక అధికారులుగా ముఖ్య భూమిక పోషించాల్సి ఉంటుందని అంతేకాకుండా బాల్యవివాహాలు జరుగుతాయన్న సమాచారం మీకు అందిన వెంటనే సంబంధిత తల్లిదండ్రుల నుంచి ఆ గ్రామంలో ఉన్న పురోహితులు




పాస్టరు లేదా కాజీస్ వారితోను గ్రామ సర్పంచ్ తోనూ ఒక బాండ్ పైన బాల్య వివాహము మా గ్రామం నందు నిర్వహించమంటూ సంతకాలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ గత నెలలో బాల్యవివాహం మేము చేయమంటూ తల్లిదండ్రులతోనూ మత పెద్దలను తో మాట కూడా తీసుకోవడం జరిగినది అంతేకాకుండా గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ,మహిళా పోలీసులు ,గ్రామ రెవెన్యూ అధికారులు ,గ్రామ సభలు నిర్వహించి బాల్యావివాహాల పైన చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని బాల్యవివాహరహిత గ్రామముగా తీర్చిదిద్దాలని తీర్మానం చేయాలని తెలిపారు ఈ సందర్భంగా శ్రీ మహేష్ డిసిపిఓ మాట్లాడుతూ మన జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా నమోదవుతున్న సంఖ్య ఎక్కువగానే ఉన్నది అందులో భాగంగానే కలెక్టర్ సూచనలు మేరకు విస్తృతంగా పాఠశాలలో గ్రామ స్థాయి లో వార్డు నందు విరివిగా బాల్య వివాహాల నిరోధక చట్టం పైన బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే అనర్థాల పైన కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నది బాల్య వివాహ ముక్తభారత్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల లో దేవాలయాలు చర్చిలు మసీదుల నందు కూడా బాలివాహానికి వ్యతిరేకంగా ఫ్లెక్సులు చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిపిఓ మహేష్ డిప్యూటీ ఎంపీడీవో ఇందిరాబాల పుట్టపర్తి మెడికల్ ఆఫీసర్ ఆయుష్ భారత్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు శ్రీ మురళీధర్ నాగలక్ష్మి డిసిపియు సిబ్బంది ఆనంద్ శివలత వనజాక్షి జగదీష్ శిశు గృహ మేనేజర్ సునీత పంచాయతీ కార్యదర్శులు వార్డ్ అడ్మిన్ కార్యదర్శులు మహిళా పోలీసులు పాల్గొన్నారు

# రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ తో ఒప్పందం.

**....ఎం ఓ యు కుదుర్చుకున్న సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ .**

**పుట్టపర్తి మార్చి 13 సీమ వార్త:** పుట్టపర్తిలోని సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, అనంతపురంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్ టి ఐ హెచ్) అవగాహన ఒప్పందాన్ని శుక్రవారం కుదుర్చుకున్నారు. సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఐపిఆర్ సెల్ "మేధో సంపత్తి హక్కులపై అవగాహన కల్పించారు. అనంతపురంలోని ఆర్.టి.ఐ హెచ్. సీఈఓ డాక్టర్ .హఫీజ్ బాషా మాట్లాడుతూ ఇన్నోవేషన్, ఎంట్రెపునర్షిప్ ల కు మద్దతు ఇవ్వడంలో . ఆర్టిఐహెచ్ భారత ప్రభుత్వ ఇనిషియేటివ్ అయిన రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎమ్మెస్ ఎం పెర్ఫార్మెన్స్, (ఆర్ఏఎంపి., ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఏపీ ఎంఎస్ఎమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్తో కలిసి పనిచేస్తుందని ఆయన వివరించారు. రెండు కార్యక్రమాలకు ప్రపంచ బ్యాంకు మద్దతు ఇస్తుందని .ఈ కార్యక్రమాల ద్వారా, ఆర్టీఐహెచ్ ఔత్సాహిక వ్యవస్థాపకులకు వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు (డిపిఆర్‌లు) తయారు చేయడం నుండి వివిధ ఏజెన్సీల నుండి గ్రాంట్లు ఆర్థిక సహాయం పొందడం వరకు మార్గదర్శకత్వం అందించడం ద్వారా వారికి మార్గనిర్దేశం చేస్తుందని , మద్దతు ఇస్తుందని డాక్టర్ బాషా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఊహించిన "ఒక కుటుంబం ఒక వ్యవస్థాపకుడు" చొరవ కింద వ్యవస్థాపకతను ప్రోత్సహించడం ఈ ప్రయత్నాల లక్ష్యం.



ఈ సెషన్‌లో, 55 మంది ఔత్సాహిక విద్యార్థి వ్యవస్థాపకులు,చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల వ్యాపార వేత్త లు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యవస్థాపక అవకాశాలు ఆవిష్కరణ మద్దతు విధానాలపై అవగాహన నిర్వహించారు. సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరికృష్ణన్, మేధో సంపత్తి హక్కుల (ఐపిఆర్) సెల్ సమన్వయకర్త ప్రొఫెసర్ ప్రశాంతి , ప్రాజెక్ట్ , పేటెంట్ల కోసం దరఖాస్తు చేసుకోవడం , పరిశోధన, ఆవిష్కరణ గ్రాంట్లను కోరే ప్రక్రియను వివరించే సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించారు.

## రైతన్నకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

# టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

**మడకశిర మార్చి 13 సీమ వార్త** రైతులకు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకొని ఉందని సత్య సాయి జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మడకశిర నియోజకవర్గం లో ఐదు మండలాలలో రైతుల ఖాతాలో 25.34 కోట్ల పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయడం జరిగింది అన్నారు. నియోజకవర్గం ఐదు మండలాలలో అన్నదాత సుఖీభవ మూడవ విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , పాల్గొన్నారు. మడకశిర నియోజకవర్గం లో మొత్తం రైతులు43300 గాను 2025 --2026 సం మూడవ విడత 6000 రూపాయలతో మొత్తం 25 .34 కోట్ల రూపాయల నిధులు ప్రతి రైతుల ఖాతాలోవిడుదల చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రైతులకు ఇచ్చిన హామీల మేరకు అన్నదాత సుఖీభవ పీఎం కిషన్ నిధులు ప్రతి



సంవత్సరం క్రమం తప్పకుండా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలోభాగంగా అన్ని కార్యక్రమాలు నెరవేర్చడం జరిగింది . మడకశిర నియోజకవర్గంలో ఈనెల 16 తేదీ నుంచి హంద్రీనీవా జలాలు మళ్లీ నియోజకవర్గంలోని అమరాపురం చెరువు రావడం జరుగుతుందన్నారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్రవకలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మండల కన్వీనర్లు కృష్ణమూర్తి క్లస్టర్ ఇన్చార్జులు నవీన్ కుమార్, అన్ని అనుబంధ సంఘాల నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు భోజన వసతి ఏర్పాటు చేసిన మెకానిక్



**సోమందేపల్లి మార్చి 13 సీమ వార్త :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల సమక్షంలో గర్భిణీ స్త్రీలకు టూ వీలర్ మెకానిక్ ఫయాజ్ ఆయన సోదరులు పోషకాహార భోజన వసతి ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి ఆరోగ్య పరీక్షల నిమిత్తమై విచ్చేస్తున్న గర్భిణీ స్త్రీలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో సేవా కార్యక్రమాలు, దానధర్మాలు చేయడం వలన చేసిన పాపాలు తొలగి పోతాయని మోక్షం లభిస్తుందని ముస్లిం మత పెద్దలు చెబుతారన్నారు. అదేవిధంగా ముస్లిం సోదరుల పవిత్ర గ్రంథమైన ఖురాన్ అవతరించిందన్నారు. అల్లా ఆశీస్సులు వారికీ ఎల్లపుడు ఉండాలని వారికీ వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకుంటూ ఆరోగ్య సిబ్బంది తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సత్య సాయి ధ్యాన మండలి ఆధ్వర్యంలో "అంతర్ముఖి" ఆనంద ఆరోగ్య యోగా శిబిరం

**కళ్యాణదుర్గం, మార్చి 13 సీమవార్త:** శ్రీ సత్య సాయి ధ్యాన మండలి, విజయవాడ ఆధ్వర్యంలో "అంతర్ముఖి -- ఆనంద ఆరోగ్య యోగా శిబిరం: సద్గురువుతో ఒకరోజు "సజ్జన సాంగత్యం" కార్యక్రమాన్ని ఈ నెల 15న కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహించ నున్నారు. స్థానిక శ్రీ సాయి సుబ్రహ్మణ్యే శ్వర స్వామి కళ్యాణ మండపంలో ఈనెల 15వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ యోగా శిబిరం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుత కాలంలో మానవుడు శాస్త్ర సాంకేతిక రంగాల్లో వేగంగా అభివృద్ధి సాధిస్తూ అంతరిక్షాన్ని చేరుకున్నప్పటికీ, అంతరంగ శుద్ధి మరియు ఆధ్యాత్మిక వికాసంపై తగిన శ్రద్ధ చూపడం లేదని బిక్షమయ్య గురూజీ పేర్కొన్నారు. దీనివల్ల అనేక మంది మానసిక, శారీరక సమస్యలను ఎదుర్కొంటూ సరైన పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు పొందలేకపోతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ఋషులు సూచించిన ఆధ్యాత్మిక మార్గం, యోగా సాధన ద్వారా మనసుకు శాంతి, శరీరానికి ఆరోగ్యం లభిస్తాయని ఆయన వివరించారు. ఈ యోగా శిబిరంలో పాల్గొని ఆధ్యాత్మిక సాధన ద్వారా జీవన విధానాన్ని మెరుగుపరుచుకోవాలని భక్తులు, ప్రజలకు నిర్వాహకులు పిలుపు నిచ్చారు. అలాగే అద్వైత



మంత్రం ద్వారా సమాధి ధ్యానం ద్వారా ఆనందాన్ని, ఆరోగ్యాన్ని ప్రసాదించే ఒకరోజు శిబిరానికి రూపకల్పన చేశామని తెలిపారు. కళ్యాణదుర్గంలో నిర్వహించిన శిబిరానికి హాజరైన వారు మహానందిలో నిర్వహించబోయే సంపూర్ణ ఆరోగ్య యోగ శిబిరానికి హాజరయ్యే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. కనుక ఈ అవకాశాన్ని ఆరోగ్యాభిలాషులందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కేజీబీవీ, గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసిల్దార్



**మడకశిర మార్చి 13 సీమ వార్త** నియోజకవర్గం లోని రొళ్ల మండల కేంద్రంలోని గురుకుల, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలలను శుక్రవారం తహసిల్దార్ చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో సిలిండర్ల పరిస్థితి ఏ విధంగా ఉంది ఇలాంటి భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు అనే విషయాలను ఆయన స్వయానా ముందుండి పరిశీలించారు. కేజీబీవీ లో ఎస్ ఓ మున్వర్ జాన్ ను అడిగి విషయాలను తెలుసుకున్నారు. అనంతరం అంబేద్కర్ గురుకుల పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో భోజన వసతి పై చర్చించారు. ఈ సందర్భంగా వీఆర్వో ధనలక్ష్మి ప్రిన్సిపాల్ మైలారప్ప తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుత్రుల మధ్య ఓంకారం.

**.....గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ**







**గోరంట్ల మార్చి 13 సీమ వార్త:** పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో గోరంట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ కార్యక్రమాన్ని శు క్రవారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో ఉన్న సరస్వతీ దేవాలయంలో సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి విద్యార్థుల విజయం కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం పాఠశాల ఆడిటోరియంలో అధ్యాపక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓంకారం వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు రానున్న పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు బి. ఈశ్వర్ ప్రసాద్, అధ్యాపక బృందం, విద్యార్థులు, మిడ్ డే మిల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ పాఠశాలలో సరస్వతీ పూజలు



**సోమందేపల్లి మార్చి 13 సీమ వార్త :**

మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో శుక్రవారం ఘనంగా సరస్వతీ పూజలు నిర్వహించారు. విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ కృష్ణవేణీ, మల్లికార్జున పదవ తరగతి విద్యార్థులతో పూజలు చేయించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయ నాయక్ పాల్గొన్నారు. ఈ నెల 16 నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పురోహితులతో ప్రత్యేక పూజలు చేయించి వారిని ఆశీర్వదించారు. విద్యార్థులకు మంచి ర్యాంకులు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని కృష్ణవేణి మల్లికార్జున తెలిపారు. అనంతరం ఎంఈఓ ఆంజనేయులు నాయక్ చేతుల మీదుగా అదనపు తరగతి గదులను ప్రారంభించారు.

## రైతులకు సబ్సిడీ ధరతో గడ్డి విత్తనాలు పంపిణీ...

**గాండ్లపెంట, మర్చి 13 సీమవార్త...**


పాడి రైతులకు గడ్డి జొన్నలు పంపిణీ చేస్తున్న పశువైద్యాధికారి.

మండలంలోని పాడిపశు ల రైతులకు అవసరమైన పశుగ్రాసం గడ్డి విత్తనాలను శుక్రవారం మండల పశు వైద్యాధికారి చెన్నకేశవులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి మాట్లాడుతూ 75% సబ్సిడీతో రైతులకు గడ్డి విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు. కేజీ జొన్నలు పూర్తి ధరూ. 92 ఉండగా, ఇందులో సబ్సిడీరూ. 69 ఫోను కేజీరూ. 23 చొప్పున జొన్నలు రైతులకు అందజేస్తున్నట్లు పశు వైద్యాధికారి తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని మండలంలోని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పశువైద్యాధికారి చెన్నకేశవులు తెలియజేశారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

**టి. సుండుపల్లి, మార్చి 13 సీమ వార్త**



మండలంలోని బ్రైట్ ట్యూషన్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ట్యూషన్ ఫౌండర్ యాస్మీన్ సుమారు రూ.10 వేల విలువైన పరీక్షా సామాగ్రి అయిన ప్యాడ్లు, పెన్లు, జ్యామెట్రీ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం ట్యూషన్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించామని, ఈ సంవత్సరం కూడా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయ మెటికలకు ఆర్.ఎం.పి వైద్యుడు వెంకటేశ్వర్లు గ్రానైట్ వితరణ.....

**అయ్యప్ప స్వామి ఆలయ మెటికల ఏర్పాటు పై అర్చకులచే భూమి పూజ కార్యక్రమం చేపట్టిన గురు స్వామి రఘునాథ్......**



**నంబులపూలకుంట: మార్చి 13 (సీమవార్త):** నంబులపూల కుంటలో కస్తూరిబా పాఠశాల సమీపంలో ఏర్పాటవుతున్న నూతన అయ్యప్ప స్వామి ఆలయం 18 మెటికలు ఏర్పాటు కోసం శుక్రవారం ప్రత్యేక అర్చకునిచే భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. అయ్యప్ప స్వామి నూతన ఆలయం ఏర్పాటు కోసం సి ఎస్ ఆర్ నిధులు 17రూ. లక్షలు, మిగతా అయ్యే ఖర్చులు దాతల సహకారంతో ఆలయం నిర్మాణ పనులు చేపడుతున్నట్లు గురుస్వామి రఘునాథ్ తెలిపారు. అయ్యప్ప స్వామి 18 మెటుకులను గ్రానైట్తో నిర్మించాలని ఎన్ పి కుంటకు చెందిన ఆర్ఎంపి వైద్యుడు వెంకటేశ్వర్లు రూ. 60 వేలు వేచించి గ్రానైట్ బండలను వితరణ చేశారు. ఈ ఆలయం నిర్మాణ పనులు త్వరగా పూర్తి అయినట్లయితేమండలంలో అయ్యప్ప మాల ధారలకు వెసులుబాటు కానున్నది. పూజా కార్యక్రమం గిరిశర్మచే నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు బత్తల చలపతి, యశ్వంత్ శెట్టి, రామాంజులు వీరితో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్యాస్ అక్రమంగా నిలువ చేస్తే కేసులు నమోదు చేస్తాం.

**:-ఆర్డీవో ఆనంద్ కుమార్. పెనుకొండ మార్చి 13 సీమ వార్త.**



గ్యాస్ అక్రమంగా నిలువ చేస్తే కేసులు నమోదు చేస్తామని ఆర్డిఓ ఆనంద్ కుమార్ తెలియజేశారు శు క్రవారం పలు హోటల్లు దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు.పలు ప్రాంతాలలో గల హోటళ్లు, రెస్టారెంట్లు మరియు బేకరీలలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో కమర్షియల్ సిలిండర్లకు బదులుగా అక్రమంగా డొమెస్టిక్ సిలిండర్లు ఉపయోగిస్తున్న మరియు నిల్వ ఉంచిన వాటిని గుర్తించి మొత్తం 19 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.విజయలక్ష్మి రెస్టారెంట్ సమీపంలోని 4 ,ఆర్బీబీ టీ స్టాల్ వద్ద 2,అభిరుచి కంచర్ల రెస్టారెంట్ గుట్టూరు వద్ద6 సిలిండర్లు,శ్రీ మారుతి అయ్యంగారు బేకరీ, పెనుకొండ వద్ద 2 సిలిండర్లు,షఫీయా గ్రాండ్ వద్ద 3 సిలిండర్లు,కియా కంపెనీ ఎదురుగా గల టిఫిన్ సెంటర్ వద్ద 2 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నారు. తనిఖీలలో సహాయ పౌర సరఫరాల అధికారి, పెనుకొండ డివిజన్ ఎన్. రమేష్ , తహశీల్దార్ స్వాతి,పౌర సరఫరాల ఉప తహశీల్దార్ ప్రభావతి ,విఆర్వో బషీర్ పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ 3వ విడత నగదు విడదల.

**పెనుకొండ మార్చి 13 సీమవార్త.**



పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధులను వర్చువల్ గా రైతుల ఖాతాలో నగదు జమ చేయడం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రతి రైతు కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం రూ. 2000 లు,రాష్ట్ర ప్రభుత్వం రూ.4000 లు విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ , పీఎం కిసాన్ పథకం కింద నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల్లో ఉన్న 42503 మంది రైతు కుటుంబాలకు రూ.24కోట్ల,96లక్షలు నేరుగా రైతుల ఖాతాలలోకి జమ చేయడం జరిగిందన్నారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వ్యవసాయ అధికారి చందన ఆధ్వర్యంలో వెంకటరెడ్డి పల్లి లో వెంకటప్ప అనే రైతు పొలంలో క్షేత్రస్థాయిలో రాగి పంటను పరిశీలించి రైతులకు మెలకువలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ ఆనంద్ కుమార్, తహశీల్దార్ స్వాతి,రాష్ట్ర సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణప్ప, ఏపీ యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య , కన్వీనర్లు శ్రీరాములు , ఈశ్వర్ ప్రసాద్, నరహరి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామకృష్ణప్ప, సోమందేపల్లి మండల కన్వీనర్ వెంకటేశులు,వ్యవసాయ అధికారులు చందన, విజయభారతి, రాజేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు ,రైతులు పాల్గొన్నారు.

## రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది - శ్రీ సత్య సాయి సేవ సమితి

**ధర్మవరం రూరల్ మార్చి 13 (సీమవార్త):**



రోగులకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మందికి భోజనపు ప్యాకెట్లను, వాటర్



ప్యాకెట్స్ లను, ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు స్వీట్లు ఆసుపత్రి వైద్యులు, సిస్టర్ల చేతులు మీదుగా రోగులకు, వారి సహాయకులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి సేవాదాతగా కీర్తిశేషులు కందుకూరి ఉజ్జినప్ప స్వామి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ తిప్పేంద్ర నాయక్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవ సమితి వారు చేస్తున్న ఈ సేవా కార్యక్రమం రోగులకు వరం లాగా మారిందని తెలుపుతూ, ఆసుపత్రి తరపున కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# తాడిమర్రి సింగిల్ విండో నూతన అధ్యక్షుడు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

**- రైతుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేయాలి -- మంత్రి సత్య కుమార్ యాదవ్**

**ధర్మవరం రూరల్ మార్చి 13 (సీమవార్త):--**





ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహాయక పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్) సింగిల్ విండోలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం స్థానిక రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షునిగా కునుకుంట్ల వడ్డీ శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే డైరెక్టర్లుగా ఆకులేటి లక్ష్మీనారాయణ, అనుగుతి రమణ తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు ఎన్డీఏ కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, హాజరై నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, డైరెక్టర్లను అభినందించారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పాల్గొనాల్సి రావడంతో ఈ కార్యక్రమానికి వ్యక్తిగతంగా హాజరుకాలేకపోయారు. అయినప్పటికీ కార్యక్రమం జరుగుతున్న సమయంలోనే సింగిల్ విండో అధ్యక్షునిగా ఎన్నికైన కునుకుంట్ల వడ్డీ శ్రీనివాస్ రెడ్డి గారికి ఫోన్ చేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ తాడిమర్రి ప్రాథమిక వ్యవసాయ సహాయక పరపతి సంఘానికి అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల శ్రీనివాస్ రెడ్డి ని అభినందిస్తూ, రైతుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఆర్థిక సహాయం, వ్యవసాయ సేవలు అందించడంలో సింగిల్ విండోలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి, సహకార రంగ బలోపేతం దిశగా నూతన కమిటీ సమర్థంగా పనిచేయాలని మంత్రి సూచించారు. తాడిమర్రి మండలంలో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ఈ సంఘం పనిచేస్తుందని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి తీసుకుంటున్న పథకాలను రైతులకు అందించడంలో ఈ సంస్థలు వారధిగా నిలవాలని కూడా సూచించారు. మంత్రివర్యులు వ్యక్తిగతంగా ఫోన్ చేసి అభినందనలు తెలియజేయడం పట్ల నూతన అధ్యక్షుడు కునుకుంట్ల వడ్డీ శ్రీనివాస్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంఘాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, రైతులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**- మడకశిర నియోజకవర్గ అభివృద్ధి మా లక్ష్యం**

**-ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్సీలు**

**అమరాపురం మార్చి 13 ప్రభాతవార్త**



రాష్ట్రంలో రైతులను ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి రైతుల పక్షపాతి చంద్రబాబు నాయుడు అని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వి అగ్రహారం గ్రామానికి శుక్రవారం మడకశిర ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్సీ లువిచ్చేసి రైతులకు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకమునకు సంబంధించిన నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు.. ముఖ్యంగా అన్నదాత3వ సుఖీభవ,22వ పీఎం కిసాన్ పథకం విడత డబ్బులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల ఖాతాలోకి జమ చేస్తున్న సందర్భంగా అమరాపురం మండల రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం నందు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు మరియు రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి దితరులుపాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు అందులో భాగంగా అమరాపురం మండలంలో ఈ ప్రాంత రైతుల దశాబ్దం నాటి కల వక్క మార్కెట్ సౌకర్యాన్ని కల్పించడానికి 10 ఎకరాల భూమిని అందజేయడంతో పాటు త్వరలో మార్కెటింగ్ ప్రాసెస్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. హంద్రీనీవా కాలువ ద్వారా కృష్ణ జలాలను ఈనెల 16 నుండి అమరాపురం మండలానికి తీసుకొని వచ్చి రైతులను ఆదుకుంటామన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగా మడకశిర నియోజకవర్గానికి బైపాస్ కెనాల్ ద్వారా కృష్ణ జలాలు తెస్తామన్నారు. వైకాపాహారంలో ఐదు సంవత్సరాల్లో 26 బోర్లు వేస్తే కూటమి ప్రభుత్వం 20 నెలల్లో 250 బోర్లను వేసి ప్రజల దాహార్తిని తీర్చమన్నారు. అదేవిధంగా సోలార్ ప్రాజెక్టులు డిఫెన్స్ ఫ్యాక్టరీ త్వరలో రాళ్లపల్లి రత్నగిరి రిజర్వాయర్ల ఏర్పాటుపై ప్రభుత్వానికి విన్నవించినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం నియోజకవర్గంలో 43,300 మంది రైతులకు గాను25 కోట్ల, 34 లక్షలు విడుదల అయినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మరియు కూటమి అభ్యర్థులను గెలిపిస్తే మడకశిర నియోజకవర్గం మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. సమస్య లేకుండా కూడా సమస్య ఉన్నట్లు సృష్టించడానికి వైకాపా శ్రేణులు ప్రయత్నిస్తున్నాయని దీన్ని ఏమాత్రం నమ్మవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు ఘనంగా సన్మానం చేశారు. ప్రకృతి వ్యవసాయం సిబ్బంది ఏర్పాటుచేసిన స్టాల్ పరిశీలించారు.ప్రత్యేక అధికారి సయ్యద్ అఫీజిల్లా, ఎంపీడీవో రామారావు ,వ్యవసాయ అధికారి మంజునాథ్ లతోపాటు అమరాపురం మండల టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ , జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి ఎం నాగరాజ్, శివరుద్రప్ప, మండల క్లస్టర్ కన్వీనర్లు అగ్రహారం నవీన్, హేమావతి కృష్ణమూర్తి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్, నియోజకవర్గ మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, జడ్పిటిసి పి ఆర్ నరసింహమూర్తి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు మద్దనకుంట రఘు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు చెన్నప్ప, సర్పంచ్ ధనుంజయ, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గౌడనకుంట విరుపాక్ష , అమరాపురం చంద్రశేఖర్ గుప్తా, డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షుడు హాలుకూరు నాగరాజు, మాజీ సర్పంచ్ విశ్వేశ్వర, చెరువు సంఘం అధ్యక్షుడు గురుసిద్ధప్ప, నాగోనపల్లి మంజునాథ్ ,డైరెక్టర్ దాదాపీర్, పంచాయతీ కన్వీనర్లు వలస నాగరాజు, గౌడనకుంట నాగరాజు, ఉదుగూరు ఆనంద్, హేమావతి తిప్పజ్జ, బసవనపల్లి చంద్ర ,మాజీ పంచాయతీ కన్వీనర్ చన్నబసప్ప, దేవగానపల్లి టైలర్ రామంజి, మాజీ డీలర్ శ్రీనివాస్, వివేక్, కెంకెర తమ్మరాయప్ప, శివరామప్ప, తిప్పేస్వామి, గొల్లమారనపల్లి రామచంద్రప్ప, మాజీ ఎంపిటిసి శివకుమార్, ఎంపిటిసి ఓంకార్ స్వామి సీనియర్ నాయకులు పుల్లికుంట నాగరాజు, పులి కుంటరాజు,ఉప్పార్లపల్లి శివకుమార్,డీలర్లుఉమేష్, రమేష్, మోహన్ ఫీల్డ్ అసిస్టెంట్లు గౌడరంగప్ప, ప్రదీప్ రెడ్డి, వెంకటేష్, దేవరాజు, ముద్దరాజు, నాగరాజు, రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రకాష్ మాజీ చెరువు సంఘం అధ్యక్షుడు గౌడనకుంట హనుమంతరాయ, ప్రకృతి వ్యవసాయ ఐ సి ఆర్ పి లు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం - ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి




**ధర్మవరం రూరల్ మార్చి 13 (సీమవార్త):**

పట్టణంలోని కె హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని మున్సిపల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురక్షితమైన ఉత్పత్తులు , వినియోగదారుల హక్కులు, స్థిరమైన జీవన శైలికి గుర్తుగా , వినియోగదారులు తమ హక్కులను కాపాడుకోవడం చాలా అవసరం అని తెలిపారు. కళాశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి వినియోగదారుల హక్కులు, వినియోగదారుల రక్షణ, వస్తువుల నాణ్యత, సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణాలకు సంబంధించిన అన్ని సమాచారాలు తెలిసి ఉండాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. వస్తువు కొనుగోలు చేసే ప్రతి వ్యక్తి నాణ్యత, ధర, స్వచ్ఛత, ప్రమాణాల గురించి సమాచారం పొందే హక్కు వుంటుంది. వీటిలో ఏది లోపించినా ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మార్కెటింగ్ ఉండే మోసపూరిత కార్యకలాపాల పై విద్యార్థులను చైతన్య పరచడమే ఈ రోజు ప్రధాన ధేయం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని వాణిజ్య శాస్త్ర ఉపన్యాసకులు యం పుష్పావతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్ర లేఖన పోటీని నిర్వహించారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి : యం రక్షిత,ద్వితీయ బహుమతి, : యం.రవీంద్ర, యం. శాంతప్ప తృతీయ బహుమతి: పి . పుష్పాంజలి, యం.వనజ అందుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్. షమీఉల్లా, డా బి.గోపాల్ నాయక్, యం భువనేశ్వరి యం. పుష్పావతి , యం సరస్వతి, జి .మీనా, జి .ధనుంజయ, బి. అనంద్ తదితర... అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## సజావుగా జరిగిన ప్రజావేదిక బహిరంగ సభ - పిడి విజయ ప్రసాద్



**ధర్మవరం రూరల్ మార్చి 13 (సీమవార్త):**

ధర్మవరం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో 19వ విడత సామాజిక తనిఖీ నిర్వహణలో భాగంగా ప్రజా వేదిక బహిరంగ సభ సజావుగా జరిగిందని పిడి విజయప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 01.04.2024 నుండి 31. 3. 2025 మధ్యకాలంలో ధర్మవరం మండలంలో జరిగిన వివిధ పనులకు సామాజిక తనిఖీ బృందములు అన్ని గ్రామ పంచాయతీలలో తనిఖీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. వీటిలో ఆడిట్ నిర్వహించగా 2 లక్షల 30,500 తేలిందని దీనిని రికవరీ చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ రికవరీలో పంచాయితీలలో 17,520 సిసి రోడ్ల కింద తేలిందని, మిగిలింది ఉపాధి హామీ పథకాలలో తేలిందని తెలిపారు. 20 పంచాయితీలకు గాను 12 కోట్ల 24 లక్షలు ఖర్చు చేయడం జరిగిందన్నరు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్ మెన్ వెంకట శివారెడ్డి, ఎంపీడీవో వెంకటేశు, ఏపీవో అనిల్ కుమార్, సుధాకర్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎస్ఆర్పి మూర్తి, డిఆర్పీలు పాల్గొన్నారు.

# 15వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

# జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్

**ధర్మవరం రూరల్ మార్చి 13 (సీమవార్త):** మా సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం చొరవ చూపాలని, అంతవరకు రిలే నిరాహార దీక్షలు ఆపేది లేదని, దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో ఉండరాదని జయకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ వివేక్ కుళ్లాయప్ప యాదవ్ తెలిపారు. పట్టణంలోని హిందువులు కూడా రోజురోజుకు దీక్షకు మద్దతు పలుకుతూ నాటికి 15వ రోజుకు చేరుకుంది. అనంతరం డాక్టర్ వివేక్ మాట్లాడుతూ ఈ దీక్షలకు పట్టణంలోని న్యాయవాదులు, విశ్రాంతి ఉద్యోగుల సంఘం, తదితరులు మద్దతు పలికారు. మద్దతు పలికిన వారిలో వెంకటరమణ, మృత్యుంజయ చలపతి, ముత్యాలప్ప, ఆదినారాయణ, దుర్గన్న, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు చలపతి, చిన్నప్ప, సుధాకర్, ఉపాధ్యక్షులు కొండయ్య, శ్రీరాములు, బార్ అసోసియేషన్ వారు, న్యాయవాదులు అయిన రామకృష్ణారెడ్డి, అంజన్ రెడ్డి, కృష్ణమోహన్, బిల్లే రవి, వెంకటేశ్వర్లు, అశోక్ కుమార్, రామాంజనేయులు,



రామానాయుడు, బాబు, వెంకటస్వామి, భాస్కర్ మద్దతు పలికినందులకు డాక్టర్ వివేక్ కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం డాక్టర్ జయ కృష్ణ మాట్లాడుతూఆనాటి నుండి ఈనాటి వరకు హిందూ దేవాలయాలలో జరుగుతున్న అన్యాయాలు, పరిష్కరించని సమస్యలపై హిందూ సమ్మేళనా కమిటీ పోరాటం చేస్తుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తాము హిందూ ధర్మం కాపాడడం కోసం అనేక పోరాటాలు సల్పడం జరిగిందని, సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఈ నిరాహార దీక్షల చేస్తున్నామని తెలిపారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తొలగించాలని, స్వతంత్ర హిందూ సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని, విద్యా సంస్థలలో హిందూ ధర్మ బోధన అనుమతించాలని, దేవాలయ మాన్యాలు ఆక్రమణలు తొలగించాలని, హిందూ మైనారిటీ విద్యాసంస్థలు ఏర్పాటుకు అనుమతించాలని, పూజారులకు 15వేల రూపాయలు నెలసరి వేతనం ఇవ్వాలని, పల్లెటూరు లలో ప్రజల ప్రాణాలు కాపాడడానికి పల్లెటూరు హాస్పిటల్ లో 24 గంటల పాటు ఎంపీపీ ఎస్ డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి పీహెచ్సీ లో ముగ్గురు ఎంపీపీ ఎస్ డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి మా లక్ష్యం

## - ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు



**ధర్మవరం రూరల్ మార్చి 13 (సీమవార్త):**

ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయడమే మా లక్ష్యము అని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెంట్ తిప్పేంద్ర నాయక్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డాక్టర్ నరసింహులు, డాక్టర్ సోనియా, డాక్టర్ సుబ్బారావు, కమిషనర్ వెంకట రమణయ్య, పుల్లయ్య, ఇంజనీర్లు పాల్గొని తమ యొక్క అమూల్యమైన సలహాలను తెలియజేశారు. తదుపరి ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓపి ముందర రోగుల సంఖ్య అధికం కావడంతో షెడ్డు వేయాలని నిర్ణయం చేయడం జరిగింది అన్నారు. రోగులతో వైద్య సేవలు ఏ విధంగా అందుతున్నాయి అన్న విషయాలను వారు ఆరా తీశారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఆరోగ్య శాఖ మంత్రి వివిధ పరికరాలకు గాను ఒక కోటి 69 లక్షలు ఇవ్వడం పట్ల కమిటీ కృతజ్ఞతలను తెలియజేసింది.

## ఉచిత పశు వైద్య శిబిరం



**సోమందేపల్లి మార్చి 13 సీమ వార్త :** మండల కేంద్రంలోని సుద్దగుంటపల్లి గ్రామంలో శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ గోరంట్ల వారి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, గోరంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ శైలజ, తెదేపా మండల కన్వీనర్ నడిమి పల్లి వెంకటేష్, ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు భానుకిర్తి స్వామి, సిద్దలింగప్ప, రామకృష్ణ, శరత్ చంద్ర రెడ్డి, మాగేచేరేవు సర్పంచ్ నరసింహులు, పందిపర్తి శ్రీనివాస్ రెడ్డి, అనసూయమ్మ, ఇర్ఫాన్, నడిమిపల్లి రామాంజి, గుడిపల్లి రంగప్ప, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ గోడౌన్ లను తనిఖీ చేసిన ఆర్డీఓ

**సోమందేపల్లి మార్చి 13 సీమ వార్త**



మండల కేంద్రంలోని మంజునాథ హెచ్ పీ గ్యాస్ గోడౌన్ ను శుక్రవారం ఆర్డీఓ ఆనంద్ కుమార్, తహసిల్దార్ మారుతి తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా గోడౌన్ లోని గృహ, వాణిజ్య సిలిండర్ల సంఖ్యను ధ్రువీకరించారు. అందుబాటులో ఉన్న స్టాక్ మరియు అవసరమైన స్టాక్ వివరాలను సమీక్షించారు. సిలిండర్ లను హోం డెలివరీ ద్వారా మాత్రమే డెలివరీ చేయాలని అలా కాకుండా గోడౌన్ నుండి నేరుగా పంపిణీ చేయకూడదని డీలర్ కు సూచించారు.

## రైతుల పొలాలకు వెళ్ళుటకు దారి చూపండి

**- ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలకు విన్నపం**



**అమరాపురం మార్చి 13 సీమ వార్త:** మండల పరిధిలో హలుకూరు గ్రామం నందు దొడగట్టమ్మ చెరువు క్రింద సుమారు50మంది రైతుల పొలాలు ఉన్నాయి. ఇందులో ఎస్సీ బీసీ పెద్దమ్మ కులాలకు వెళ్ళడానికి దారి చూపాలని మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిలకు వినతి అందజేశారు. ఇదే దారి ప్రక్కలోని 50 ఇండ్లు ఉన్నాయి. ప్రధాన రహదారి నుండి ఎడమ వైపుకు వెళ్ళుటకు రోడ్డు ప్రక్కల లోనే ఉన్న రత్నమ్మ దారి లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్నది. పరంబోకు స్థలంలో వక్కతోటలు పెట్టుకుని ఉన్నారు. ఇందులో బోర్డు కూడా ఉన్నది. దొడగట్టమ్మ చెరువు ద్వారానే హంద్రీనీవా కృష్ణ జలాలు అమరాపురం చెరువుకు వెళ్లాల్సి ఉన్నందున అత్యవసర వేళలో వాహనాలు పోవడానికి కూడా దారి లేని పరిస్థితి ప్రస్తుతం ఉన్నది. ఈ సమస్యను పరిష్కరించి ఈ ప్రాంత రైతులకు దారి చూపాలని గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జడ్పిటిసి పిఆర్ నరసింహమూర్తి, మాజీ సర్పంచ్ ప్రకాష్, మాజీ డీలర్లు శ్రీనివాస్, సుదింద్ర, రామన్న, డీలర్ హిమంతరాజు, రఘు మల్లేశ, పంచాయతీ కో కన్వీనర్ జయరామప్ప, చెరువు సంఘం అధ్యక్షుడు శివరామప్ప, షణ్ముఖ తదితరులు మరియు రైతులు మహిళలు కోరారు. ఈ సందర్భంగా దారిని పరిశీలించిన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు స్థానిక తహసిల్దార్ మరి రెవిన్యూ సిబ్బందిని పంపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## పాఠశాల వేడుకగా వార్షికోత్సవాలు

## ఘనంగా జరిగిన సరస్వతి దేవి పూజా కార్యక్రమం......





**నంబులపూలకుంట: మార్చి 13 (సీమ వార్త):** సమాజంలో విద్యపై ఎక్కువ దృష్టి పెట్టి ఉన్నత చదువులే లక్ష్యంగా తీసుకొని తల్లిదండ్రులు కష్టపడి పిల్లలను విద్య లో వెనుకడుగు వేయకుండా ముందుకు తీసుకొస్తున్న తరుణంలో విద్యార్థులు తల్లిదండ్రుల ఆత్మగౌరం నింపాలంటే కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈఓ గోపాల్ నాయక్, ఎంఈఓ సుబ్బిరెడ్డి పేర్కొన్నారు. చెడు ఆలోచనలు దూరం చేసి పది పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తారని విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలు మాట్లాడారు.ఈ సందర్భంగా నంబుల పూలకుంట ఉన్నత పాఠశాల, తూర్పు నడింపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల వార్షికోత్సవం కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు 16 నుంచి జరగనున్న సందర్భంగా ప్రధానో ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సరస్వతి దేవి పూజా కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు విద్యార్థులు సరస్వతి దేవికి పూజలు చేసి మంచి ఫలితాలు సాధించేలా అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం పిల్లలు సాంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణయ్య, సందీప్, శివయ్య, శంకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, శంకర్ రెడ్డి తదితరులుఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసిన

## కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్ మర్చి 13 సీమా వార్త :** గుంతకల్,రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి 20,000రూపాయలు ఇచ్చి రైతులకు అండగా ఉంటామని



చెప్పిన విధంగా ఈరోజు మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు కేంద్ర ప్రభుత్వం 2000 రాష్ట్ర ప్రభుత్వం 4000 మొత్తంగా కలిపి 6000 రూపాయలు రైతన్నల ఖాతాలో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం మల్లేనిపల్లి గ్రామం నందు గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం గారు మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి గారు అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులను గుంతకల్లు నియోజకవర్గం మొత్తం రైతన్నలకు 16 కోట్లా 31లక్షల రూపాయలు రైతన్నల సమక్షంలో చెక్కులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు విడుతలుగా ఏడాదికి 20000 రూపాయలు చొప్పున రైతన్న ఖాతాలో జమ చేయడం జరిగిందని రైతులకు అండగా నిలబడే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు రైతన్నలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు మరియు మల్లెనిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన గుట్ట బాబు



**రాయచోటి మార్చి 13 సీమ వార్త**

మాధవరం గురి కాని వాళ్ళ పల్లెకు చెందిన ముడి రఘుపతి నాయుడు పార్థివ దేహానికి నివాళులర్పించిన టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ కోడూరు అబ్జర్వర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు గుట్ట బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు నాయుడు, సుబ్బరామప్ప నాయుడు, శ్రీరాములు నాయుడు, రెడ్డి మల్లప్ప నాయుడు, బ్రహ్మనాయుడు మల్లయ్య నాయుడు, మోహన్ నాయుడు, వెంకటరామ నాయుడు, చలపతి నాయుడు, కదిరప్ప నాయుడు హర్షవర్ధన్ నాయుడు, మనోహర్ నాయుడు వెంకటరత్నం నాయుడు బాల నాగప్ప నాయుడు,రెడ్డి నాయుడు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసిన అధికారులు



**ధర్మవరం రూరల్ మార్చి 13 (సీమవార్త):**

జిల్లా కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల అధికారుల ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణములోని హోటల్లు, రెస్టారెంట్లు ఇతర అంగడులను, ధర్మవరం ఆర్డీవో రామసుబ్బయ్య, తాసిల్దార్ సురేష్ బాబు, పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్ అందరూ కలిసి ధర్మవరం, చెన్నై కొత్తపల్లి, రామగిరి, తాడిమర్రి,పుట్టపర్తి, గ్రామ రెవెన్యూ అధికారులు ఆధ్వర్యంలో తీవ్రంగా తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేని 11 గ్యాస్ సిలిండర్లను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. అదేవిధంగా గ్యాస్ గోడౌన్ ల నందు కూడా ఎటువంటి స్టాక్ రిజిస్టర్ లేదు అని వారు స్పష్టం చేశారు. సదరు నివేదికను జిల్లా కలెక్టర్కు పంపుతున్నట్లు తెలిపారు. అనంతరం పట్టణంలోని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ గ్యాస్ ఏజెన్సీ, మేనేజర్ వారికి గ్యాస్ లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం సూచించిన గడువు లోపల గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేయాలని తెలపడం జరిగిందన్నారు. ఇక హోటల్లు ,రెస్టారెంట్లు, వ్యాపారం చేసే వారు ఎవరైనా సరే ఇంటి గృహానికి ఉపయోగపడే సిలిండర్లు వాడరాదని కేవలం కమర్షియల్ సిరిండర్స్ మాత్రమే ఏజెన్సీ ద్వారా బుక్ చేసుకుని రసీదు పొంది వినియోగించాలని తెలిపారు. అట్లు లేని యెడల క్రిమినల్ కేసు బుక్ చేసి జరిమానా విధించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్డి రమణబాబు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి

## పార్లమెంట్ అధ్యక్షులు ప్రసాద్ బాబు



**టి. సుండుపల్లి, మార్చి 13 సీమ వార్త:** మండల పరిధిలోని కంచిపాటి వాండ్లపల్లి గ్రామంలో శనివారం నిర్వహించనున్న శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట మరియు సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు, రాష్ట్ర కార్యదర్శి మహేష్ నాయుడు, మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు హాజరుకానున్నారు.కంచిపాటి వాండ్లపల్లి గ్రామస్థుల ఆహ్వానం మేరకు వారు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. శనివారం ఉదయం 10 గంటలకు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అలాగే బీజేపీ మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై పార్లమెంటరీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు కు స్వాగతం పలకనున్నారు. అనంతరం అందరూ కలిసి శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట మరియు సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి వెళ్లనున్నట్లు నాయకులు తెలిపారు.

## నేడు గీతా మందిరంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**ఉచిత మెడికల్ క్యాంపు.. రక్తదాన శిబిరం.. సాంస్కృతిక కార్యక్రమాలు..**

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్**

**అనంతపురం, మార్చి 13 సీమ వార్త.**



అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న గీతా మందిరం ఫంక్షన్ హాల్ లో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టి సి వరుణ్ హాజరై జెండా ఆవిష్కరణ చేస్తారని అపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ తెలిపారు. జనసేన పార్టీ కార్యకర్తలు, నగర ప్రజల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అదేవిధంగా సామాజిక సేవ దృక్పథంలో భాగంగా తమ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. సభ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ప్రపంచవినియోగదారుల హక్కుల పరిరక్షణ దినోత్సము.




**కళ్యాణదుర్గం మార్చి 13 సీమ వార్త.:** హక్కుల చట్టం ఓ వజ్రయుధం లాంటిది ప్రతి వినియోగదారుడు దీన్ని సద్వినియోగం చేసుకోవాలి.ఈ సంవత్సరం తీమ్ "సురక్షితమైన ఉత్పత్తులతో నే వినియోగదారుల కు ఆత్మ విశ్వాసం "అంశం పై 2026,సమావేశం ను నిర్వహించారు. న్యూ చల్లా కాంప్లెక్స్ (దొడగట్ట రోడ్ )లో జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర ఉత్తమ వినియోగ, సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్ చౌదరితెలియజేసారు :ఆన్లైన్ లావాదేవీలు పై జాగ్రత్త వహించాలి. ప్రపంచవినియోగదారుల హక్కుల పరిరక్షణ దినము రాష్ట్ర ప్రభుత్వం రోజువారీ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 1986పై విశ్రుత మైన అవగాహన, మరల ఈ చట్టం సవరణ 2019ను కూడా ప్రచారం వినియోగదారుడు తీసుకొన్న వస్తువులు , నాణ్యతలోపం, ఎక్సపైరీ, మ్యాన్ఫాక్చర్ తేదీ, వీఁరా ధర, విటన్నీటి పై జాగ్రత్త లు, కొన్న వస్తువులకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలిని అని జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సభ్యులు చల్లా కిషోర్ చౌదరి, ముఖ్య అతిథులు కళ్యాణదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మీ దేవి రమేష్, డాక్టర్ సాధన ప్రవీణ్ సమావేశంలో ఈ విషయాలు వివరించారు, ఈ సమావేశంలో రిటైర్డ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున,జిల్లా వినియోగదారుల సంఘ గౌరవఅధ్యక్షులు చల్లా రాజశేఖర్ చౌదరి, జెనరల్ సర్జన్ డాక్టర్ తలారి, మురళి కృష్ణ, డాక్టర్గా. ఎ శ్రీనివాస్ కుమార్,జెర్నలిస్ట్ లింగప్రసాద్,మహిళా వినియోగదారుల సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి,, జాతీయ ఉత్తమ వ్యాయామఉపాధ్యాయఅవార్డు గ్రహీత కిరణ్ చౌదరి, రోజ్లీ రాజేష్,జిల్లా ఐ జి డి సంస్థ కోఆర్డినేటర్ ధర్గయ్య, సురేఖ,పోతులయ్య, డిగ్రీ కాలేజీ లెక్చరర్ బాబు రావు,బాబా తదితరులు వందలాది మంది మహిళలు, జ్యోతిర్మయిడిగ్రీ విద్యార్థిని లు పాల్గొన్న రు, ఈ వినియోగదారుల చట్టం ఓ వజ్రాయుదం అని దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి అని సూచించారు,అనంతరం సీనియర్ కన్స్యూమర్ ఆక్టివిస్ట్ శ్రీ చల్లా రాజశేఖర్ చౌదరి గారిని, మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మి దేవి ని, మహిళా వినియోగదారుల సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, చల్లా కిషోర్ చౌదరి ని కూడా సన్మానం చేశారు

## ఓ రైతన్నా...మీ సేవలకు మా సెల్యూట్..!!

-మొదటిపేజీ తరువాయి









ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. సత్యసాయి జిల్లాలో సుమారు 2,65,040 మంది రైతులకు రూ. 155.26 కోట్లు మంజూరు చేశామని తెలిపారు . వ్యవసాయంపై ఆధారపడిన రాష్ట్రం మనదన్నారు. అన్నం పెట్టే రైతుల శ్రమ విలువ వెలకట్టలేనిది అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలని ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విధానాన్ని తీసుకొచ్చారని తెలిపారు. వ్యవసాయంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయాన్ని పొందే విధంగా రైతులకు రాయితో పంట సాగు డ్రోన్లు ,మందుల పిచికారి డ్రోన్లు సాంకేతిక పరిజ్ఞానం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రాష్ట్రంలో ఐటీ విప్లవ కర్త ముఖ్యమంత్రి చంద్రబాబే అని కొనియాడారు. ప్రభుత్వం వ్యవసాయ రైతాంగానికి ప్రభుత్వ రాయితీతో అందిస్తున్న డ్రిప్పు స్పింకర్లు డ్రోన్లు వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతాంగాన్ని కోరారు. జాయింట్ కలెక్టర్ మంత్రి మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం పంట పెట్టుబడి సాయం కింద ఏడాదికి 20 వేలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా డబ్బులు జమ చేస్తోందని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వ్యవసాయంలో నూతన సాంకేతిక విధానాలతో పంటల సాగు విధానాల్లో మేలైన వంగడాలతో తక్కువ ఖర్చు చేసి ఎక్కువ పంట లాభాన్ని పొందాలని రైతులకు సూచించారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సబ్సిడీ రాయితీ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాలానికి అనుగుణంగా రైతులు లాభదాయకమైన పంటలు సాగు చేసి అధిక లబ్ధి పొందాలని సూచించారు. అంతకుముందు ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న వ్యవసాయ డ్రోన్లు మందుల పిచికారి విధానాలను ఎమ్మెల్యే పల్లె సింధూర తో పాటు జాయింట్ కలెక్టర్ ,ఆర్డీఓ ,రైతులతో కలిసి పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంతో పండించే నవధాన్యాల విధానాలను మహిళా రైతుతో అడిగి తెలుసుకొన్నారు. అంతకుముందు రైతులు సిద్ధప్ప, కేశవులు ,కేశవరెడ్డి సాగు చేస్తున్న పంటలు వచ్చిన ఆదాయాన్ని రైతులకు వెల్లడించారు. అనంతరం నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లబ్ది పొందిన 44348 మంది రైతులకు రూ. 26.10 కోట్లు నిధుల చెక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆర్డిఓ సువర్ణ ,జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య మండల వ్యవసాయ అధికారి నటరాజ్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్లు యశోద రాయుడు,శ్రీనివాసులు,సహకార సొసైటీ అధ్యక్షులు చెన్నకృష్ణ , మండల వ్యవసాధికారి నటరాజ్ , తహసీల్దార్ నరసింహులు, ఎంపీడీఓ గంగులప్ప ,మార్కెట్ యార్డ్,సాగునీటి సంఘం పాలకవర్గ సభ్యులు,సహకార సొసైటీ సభ్యులు రైతులు ,కూటమి పార్టీల సభ్యులు చింతా మల్లిరెడ్డి,లావణ్య ,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కి ఒద విద్యార్థులకు చేపలు

**హైదరాబాద్ :** మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు చేపలను అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం ద్వారా అనేక మంది విద్యార్థులకు కడుపు నిండుతుంది. ఈ నేపథ్యంలోనే వారికి పౌష్టికాహారాన్ని కూడా అందించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. చేపల వల్ల విద్యార్థులకు పౌష్టికాహారం అందించవచ్చని, ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని చేపల చెరువుల నుంచి ఉత్పత్తి అయ్యే చేపలను విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అందిస్తే అటు మత్యకారులకు ఇటు విద్యార్థులకు మేలు జరుగుతుందని మత్య, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆలోచనగా తెలుస్తోంది. ఇదే అంశాన్ని మంత్రి వాకిటి శ్రీహరి సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్టుగా తెలిసింది. ఇప్పటికే విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకంపై సిఎం రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేకంగా దృష్టిపెట్టారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పిల్లలు కడుపునిండా పౌష్టికాహారం తినేలా చూడాలని అధికారులను సిఎం ఆదేశించారు. అయితే, విద్యార్థులకు చికెన్ స్థానంలో చేపలు పెడితే మరింత పోషకాహారం లభిస్తుందని ఈ నేపథ్యంలోనే వారానికోసారి చికెన్ స్థానంలో ఫిష్ అందించాలని సిఎం రేవంత్‌రెడ్డి కూడా నిర్ణయించినట్టుగా తెలిసింది.

# తాడిమర్రి సింగిల్ విండో నూతన అధ్యక్షుడు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం

**- రైతుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేయాలి -- మంత్రి సత్య కుమార్ యాదవ్**





**ధర్మవరం రూరల్ మార్చి 13 (సీమవార్త):--** ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహాయక పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్) సింగిల్ విండోలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం ఎన్డీఏ కూటమి నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం స్థానిక రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షునిగా కునుకుంట్ల వడ్డీ శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే డైరెక్టర్లుగా ఆకులేటి లక్ష్మీనారాయణ, అనుగుతి రమణ తమ పదవులకు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులకు ఎన్డీఏ కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, హాజరై నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, డైరెక్టర్లను అభినందించారు. ఇదిలా ఉండగా, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పాల్గొనాల్సి రావడంతో ఈ కార్యక్రమానికి వ్యక్తిగతంగా హాజరుకాలేకపోయారు. అయినప్పటికీ కార్యక్రమం జరుగుతున్న సమయంలోనే సింగిల్ విండో అధ్యక్షునిగా ఎన్నికైన కునుకుంట్ల వడ్డీ శ్రీనివాస్ రెడ్డి గారికి ఫోన్ చేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ తాడిమర్రి ప్రాథమిక వ్యవసాయ సహాయక పరపతి సంఘానికి అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల శ్రీనివాస్ రెడ్డి ని అభినందిస్తూ, రైతుల సంక్షేమం కోసం నిబద్ధతతో పనిచేయాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు ఆర్థిక సహాయం, వ్యవసాయ సేవలు అందించడంలో సింగిల్ విండోలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రైతుల అభివృద్ధి, సహకార రంగ బలోపేతం దిశగా నూతన కమిటీ సమర్థంగా పనిచేయాలని మంత్రి సూచించారు. తాడిమర్రి మండలంలో రైతులకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ఈ సంఘం పనిచేస్తుందని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి తీసుకుంటున్న పథకాలను రైతులకు అందించడంలో ఈ సంస్థలు వారధిగా నిలవాలని కూడా సూచించారు. మంత్రివర్యులు వ్యక్తిగతంగా ఫోన్ చేసి అభినందనలు తెలియజేయడం పట్ల నూతన అధ్యక్షుడు కునుకుంట్ల వడ్డీ శ్రీనివాస్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని సంఘాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, రైతులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రన్న వచ్చాకే....కరవు నేలపై నీరు పారింది..!!







**అనంతపురం మార్చి 13 సీమ వార్త.**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014లో ముఖ్యమంత్రి అయ్యాకనే.. కరవు నేలపై నీరు పారిందని ఆ రోజులు ఎప్పటికీ మర్చిపోలేమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల పరిధిలోని ఆలమూరు గ్రామంలో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో ఆమె జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా మత్స్యశాఖ ఆధ్వర్యంలో పీ.ఎం.ఎం.ఎస్.వై పథకం ద్వారా 40శాతం సబ్సిడీతో చేపపిల్లలను వదిలే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలమూరు చెరువు వద్ద ఎమ్మెల్యే సునీతో పాటు రైతులు, మత్స్యకారులు, టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 32వేలు చేప పిల్లలను వదిలారు. అలాగే రాప్తాడు చెరువులోకి 9వేల 200లు, మదిగుబ్బ చెరువులోకి 7వేల 900, తోపుదుర్తి చిన్న చెరువులోకి 4వేల 600, తోపుదుర్తి పెద్ద చెరువులోకి 11వేల 800 మొత్తం 65వేల 500 చేపపిల్లలను ఆయా గ్రామాల సాగునీటి చెరువులలోకి వదిలారు. ఆ తర్వాత అన్నదాత సుఖీభవ మూడవ విడత పంపిణీలో భాగంగా అనంతపురం రూరల్ మండలం ఆలమూరు గ్రామంలోని రైతు సూర్యనారాయణ పొలంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎమ్మెల్యే సునీత రైతులతో సమావేశమయ్యారు. అరటి, మొక్కజొన్న, చీని పంటలను పరిశీలించి రైతులతో పంటల స్థితిగతులను తెలుసుకున్నారు. వివిధ పంటలో సాగు, ఉత్పత్తి, దిగుబడి, మార్కెటింగ్ లో ఉన్న సమస్యల్ని చర్చించారు. రైతులు ఒక యూనిటీగా ఏర్పడి పంటల ఉత్పత్తి పంటల మార్కెటింగ్ పై దృష్టి సారించాలని కలెక్టర్ గారు రైతులకు సూచించారు. అనంతరం అన్నదాత సుఖీభవకి సంబంధించిన మెగా చెక్కును అందజేశారు. రాప్తాడు నియోజకవర్గంలో సుమారు 51వేల 500మంది రైతులకు 3వ విడుతలో రాష్ట్రం రూ. 20.60 కోట్లు, కేంద్రం రూ. 10.30 కోట్లు మొత్తం రూ. 30.90 కోట్లు జమ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు 20వేల రూపాయలు అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం 3వ విడుత 6వేలతో కలిపి మొత్తం 20వేల రూపాయలు అందజేశామన్నారు. గత వైసిపి ప్రభుత్వం 20వేలు, 30వేలు ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చారన్నారు. కనీసం రూ. 13,500 కూడా రైతులందరికి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం రైతులకు అకౌంట్లో డబ్బు జమ చేశారని.. ఈరోజు ప్రతి రైతు కళ్లలో ఆనందం కనిపిస్తోందన్నారు. ఒకప్పుడు నీరు లేక అల్లాడిన ఈ ప్రాంతంలో చెరువులను నింపుకొని చేప పిల్లలు వదిలేవరకు వచ్చామన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హంద్రీనీవా నీరు తీసుకురావడం వలన సాధ్యమైందన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ కుడి కాలువ ద్వారా చెరువులకు నీరు అందిస్తున్నారని అయితే నిర్దేశిత చెరువులకు నీరు అందాలంటే మరొక టీఎంసీ అదనంగా నీరు విడుదల చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా నీరు అందక చాలా ప్రాంతాల్లో గొడవలు జరిగాయన్నారు. కాలువ గట్ల మీద రాత్రి వేళల్లో పహారా కాయాల్సిన పరిస్థితి కూడా ఉండేదన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు హంద్రీనీవా కాలువను పీఏబీఆర్ కుడికాలువను అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఒప్పుకున్నట్లు చెప్పారు. అసెంబ్లీలో కూడా ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. కేవలం నాలుగున్నర కోట్ల రూపాయలు విడుదల చేస్తే అది సాధ్యమవుతుందని.. జిల్లా కలెక్టర్ కూడా ఈ విషయంలో చొరవ చూపుతున్నారన్నారు. త్వరలోనే ఆ కల సాకారం అవుతుందన్నారు. రైతులంతా ఒకే రకం పంటలు వేసి ఎక్కడ నష్టపోవద్దని మరోసారి పరిటాల సునీత సూచించారు. తాను కూడా తన వ్యవసాయ క్షేత్రంలో పంటలు సాగు చేయాలనుకున్నప్పుడు చాలా మంది రైతులను, నిపుణులను సంప్రదించి పంటలను మారుస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ రైతుల విషయంలో చేసిన సలహాలు చాలా విలువైనవని త్వరలోనే ఆయనతో ఒక సమావేశం నిర్వహించి రైతులకు అవగాహన కల్పిస్తామని చెప్పారు. రాప్తాడు నియోజకవర్గం ప్రాంతానికి నీరు ఇస్తే రైతులు బంగారు పంటలు పండిస్తారని అన్నారు. నీరు మార్కెటింగ్ సౌకర్యం ఉంటే రైతులకు ఎలాంటి సబ్సిడీలు అవసరం ఉండదని... అలాంటి రోజులు మనం చూడాలని ఎమ్మెల్యే సునీత ఆకాంక్షించారు...

## "సేనాని" వెంట కొత్త జన "సైన్యం"..!!

-మొదటిపేజీ తరువాయి

నింపుతున్నారు .కొన్ని ప్రాంతాలలో ఆయన స్వయంగా పర్యటించి నేరుగా ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలు చేపట్టారు. అదే సందర్భంలో క్షేత్రస్థాయిలో కార్యకర్తలు, అభిమానులను పార్టీలో చేర్పించి సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా స్థాయి నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో అక్కడక్కడ భారీ స్థాయిలో సభ్యత్వనమోదుకు శ్రీకారం చుడుతున్నారు. ఇతర రాజకీయ పార్టీల తరహాలో ఇప్పటికే బూత్ లెవెల్ , గ్రామీణ, మండల స్థాయి కార్యవర్గాలు లేకపోవడంతో ఇప్పటికిప్పుడు నూతన కమిటీలు వేసే బాధ్యతను జిల్లా స్థాయి నాయకులు స్వయంగా తీసుకోవాల్సి వచ్చింది. సహజంగా సినిమా గ్లామర్ కు తోడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా ప్రభుత్వంలో భాగస్వామ్యం తీసుకున్న నేపథ్యంలో పార్టీలో చేరేందుకు వేలాదిమంది ఉత్సుకత చూపుతున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కడ పార్టీ సమావేశాలు ఏర్పాటు చేసినా జనం సమావేశాలకు విరగబడుతున్నారు.ఇదిలా ఉండగా త్వరలో రానున్న జెడ్పీటీసీ ఎన్నికలు, గ్రామపంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని తక్కువ సమయంలో బలోపేతం చేసుకునేందుకు అధిష్టానం కృషిచేస్తోంది.అంతేగాక కూటమి పేరుతో ఒక్కటైన మూడు పార్టీలలో జనసేన ఒక్కటి కావడంతో ప్రజల్లో ఉనికి కోసం గట్టి పోరాటం చేయాల్సిన పరిస్థితి ఉంది.పేరుకు పాలనలో భాగస్వామ్యం ఉన్నా స్థానికంగా టీడీపీ నేతలు అన్ని అంశాలలో ఆధిపత్యం చెలాయిస్తున్నారు .ప్రభుత్వ పథకాల అమలు మొదలు, అభివృద్ధి కార్యక్రమాలలో కీలకపాత్ర టీడీపీ మాత్రమే పోషిస్తోంది. ప్రోటోకాల్ విషయంలో కూటమిలోని ఇతర రాడ్డు పార్టీలకు పెద్దగా ప్రాధాన్యం దక్కడం లేదు. ఈ కారణంగా స్వయంప్రతిపత్తి కోల్పోతున్నామనే భావన జనసేన శ్రేణుల్లో బలంగా ఉంది. ఈ పరిస్థితి నుండి పూర్తిగా బయటపడ్డాలని ప్రజల్లో తమ పార్టీకి ప్రత్యేక గుర్తింపు కావాలని జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు పట్టుదలగా ఉన్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాకు సంబంధించి పార్టీ జిల్లా అధ్యక్షులు , ఆహుడా చైర్మన్ టి సి.వరుణ్ పార్టీ బలోపేతానికి పార్టీ శ్రేణుల్లో హుషారు నింపేందుకు గట్టిగా కృషి అన్నారు. ఆయనతో పాటు పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేయడంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య,కాయగూరల లక్ష్మీప్రసాద్, వాసగిరి మణికంఠ, లేయర్ జయరామిరెడ్డి లాంటి వాళ్ళు ఎన్నో ఏళ్లుగా పార్టీ ఎదుగుదలకు కృషిచేస్తూ వచ్చారు. అధిష్టానం నిర్ణయం మేరకు పార్టీ కార్యక్రమాలు నిర్విరామంగా నిర్వహించి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు. శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు చిలకం మధుసూదన్ రెడ్డి కూడా నిరంతరం పార్టీ పటిష్టతకు శక్తి వంచన లేకుండా పాటు పడుతున్నారు.ఆయనతో పాటు పత్తి చంద్రశేఖర్ , భైరవప్రసాద్ , ఆకుల ఉమేష్ లాంటి వాళ్ళు పార్టీ ఆవిర్భావం నుండి పార్టీని వెన్నంటి ఉండి పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్ళడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. క్రింది స్థాయిలో ఇతర పార్టీల నేతలతో జనసేన నేతల సమన్వయం అంత సులభం కాదు. ఆవేశంగా మి నందుకు సాగితే తేనె తుట్టెను కదిలించిన చందంగా పరిస్థితి మారుతుంది..అందుకే అధినేత తమ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ సమన్వయం పాటించాలని సూచిస్తున్నారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని ఆచితూచి అడుగులు వేస్తున్నారు.కొన్ని సందర్భాలలో కింది స్థాయి నేతల విషయంలో కొంత కటువుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ నియంత్రణ విషయంలో జనసేనాని ఏ మాత్రం మొహమాటం లేకుండా నిష్కర్షగా వ్యవహరిస్తున్నారు. ఏది ఏమైనా వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పార్టీ స్వయం సమృద్ధి సాధించడం ఇక లక్ష్యం కాగా స్థానిక సంస్థల ఎన్నికలలో నిర్ణీత స్థానాల్లో అధికారం సొంతం చేసుకోవాలనే విధంగా అధినేత ఆలోచనలు ఉన్నట్లు పరిశీలకులు అంటున్నారు. అంచలంచెలుగా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రముఖ వైకాపా..టీడీపీ లకు ధీటుగా ప్రజల్లో గుర్తింపు తీసుకురాలనే అధినేత ఆలోచనలకు అనుగుణంగా స్థానిక నాయకులు చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం కావాలని పవన్ అభిమానులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా పవన్ అడుగులు పదిలంగా పడి జనాభిప్రాయం అనుకూలంగా మారితే వచ్చే ఎన్నికలలో తమ ఎదుగుదలకు ముప్పుగా మారుతుందనే భయం వైకాపా శ్రేణుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. రాజకీయాలలో భవిష్యత్ పరిణామాలు ఇలా ఉంటాయని ఊహించడం కూడా కష్టమే అని పరిశీలకులు అంటున్నారు.అందుకు కారణం కూటమిగా మూడు పార్టీలు ఏర్పడి నడుపుతున్న రాజకీయం ఒకటైతే కొన్ని సందర్భాలలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు ప్రజలకు గూటం కొట్టినట్లుగా ఉందని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇందుకు ఉదాహరణ సూపర్ సిక్స్ అమలు వైఫల్యాలను వారు ఎత్తిచూపుతున్నారు.అందుచేతనే కూటమిలో ఒక్కటిగా ఉంటూ తన ప్రత్యేకతను నిలుపుకోవాలని జనసేన ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది.

సీమ వార్త తెలుగు దినపత్రిక

# మార్చిలోనే మండుతోంది



**హైదరాబాద్ :** ఈ ఏడాది కాస్త ముందుగానే వేసవి పలకరించింది. మార్చి నెల ఆరంభం నుంచే బాణుడు ప్రతాపం చూపుతున్నాడు. తొలిసారి దేశ వ్యాప్తంగా పలు చోట్ల వడగాల్పులు వీశాయి. ముఖ్యంగా ఉత్తర భారతంలోని గుజరాత్‌లోని సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు చేసుకున్నాయి. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలలో చాలా చోట్ల, గుజరాత్‌లో కొన్ని చోట్ల వేడి గాల్పులు నెలకొన్నాయి. అటు విదర్భలోనూ ఇదే పరిస్థితి నెలకొన్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల ప్రారంభంలో విదర్భలో వేడి తరంగ పరిస్థితులు నమోదైనప్పటికీ, బుధవారం నాటికి దేశంలోని పశ్చిమ ప్రాంతాలలో మొదటిసారి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు గుర్తించింది. వాతావరణ మార్పుల వల్ల శీతాకాలం ? వేసవి మధ్య వ్యవధి యేటా కుంచించుకుపోతున్నట్లు, దీని పర్యావసానమే వేసవి త్వరగా ఆగమిస్తున్నట్లు నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రాజస్థాన్ మీదుగా వీచే యాంటీ సైక్లోన్ వేడి గాలులను గుజరాత్ వైపుకు తీసుకువెళుతోంది. దీని వలన ఈ ప్రాంతంపై గాలి తగ్గిపోతుందని స్కైమెట్ వెదర్‌లో క్లైమాట్ అండ్ మెటీరియాలజీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ పలావత్ అన్నారు. ఇది యేటా పునరావృతమవుతున్నట్లు ఆయన తెలిపారు. మరోషాకింగ్ విషయం ఏమంటే.. వసంత కాలం కనుమరుగవుతుంది. శీతాకాలం నుంచి వేసవికి మార్పు చాలా త్వరగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇటీవలి సంవత్సరాల్లో ఈ ధోరణి అధికంగా కనిపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గుజరాత్, పశ్చిమ రాజస్థాన్, విదర్భ ప్రాంతాలలో చాలా చోట్ల, మధ్యప్రదేశ్, మరాఠ్వాడ ప్రాంతాలలో కొన్ని చోట్ల, ఛత్తీస్‌గఢ్, ఒడిశా ప్రాంతాలలో కొన్ని చోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38 నుంచి 42 డిగ్రీల సెంటిగ్రేట్ పరిధిలో ఉన్నాయి. ఢిల్లీలో గరిష్ట ఉష్ణోగ్రతలు 35 నుంచి 38లీసెంటిగ్రేట్ మధ్య ఉన్నాయి. హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, పశ్చిమ రాజస్థాన్, తూర్పు రాజస్థాన్, పంజాబ్, గుజరాత్, సౌరాష్ట్ర, కచ్‌లలో చాలా చోట్ల పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5.1 డిగ్రీలకుపైగా ఉన్నాయి. ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కింలలో చాలా చోట్ల, మధ్య మహారాష్ట్ర, తీర కర్ణాటకలో కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3.1 నుంచి 5.0 డిగ్రీల సెంటిగ్రేట్ వరకు గణనీయంగా ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. మార్చిలో ఇటువంటి వేడిగాలులు సాధారణమేనని, దీనిని ముందుగానే అంచనా వేశామని ఎఓఆ డైరెక్టర్ జనరల్ ఎం మోహపాత్ర అన్నారు.గుజరాత్‌లో వేడిగాలులు, తీవ్రమైన వేడిగాలులు కొనసాగే అవకాశం ఉంది. అరుణాచల్ ప్రదేశ్‌లో మార్చి 12 నుంచి14 తేదీలలో, అస్సాం, మేఘాలయలో మార్చి 13 నుంచి 15 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇక మైదాన ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరినప్పుడు, పగటి ఉష్ణోగ్రత సాధారణం కంటే 4.5 డిగ్రీలు అధికంగా ఉంటే వడగాలులు వీస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. వేసవి త్వరగా ప్రారంభం కావడం వల్ల దేశ వ్యాప్తంగా విద్యుత్ మౌలిక సదుపాయాలపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ ఏడాది 2024 కంటే తీవ్రంగా ఎండలు ఉండే అవకాశం ఉంది. కేవలం భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకావం ఉందని, దీంతో విద్యుత్ డిమాండ్ పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.భారత్ చమురు, గ్యాస్ అవసరాలలో 85 శాతం విదేశీ సరఫరాదారులపై ఆధారపడి ఉంది. ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఇంధన దిగుమతులు దెబ్బతినడంతో ప్రస్తుత గ్యాస్ అవసరంలో 25 శాతం కోరత ఏర్పడినట్లు పెట్రోలియం, గ్యాస్ మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు తెలిపారు.

# నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

**34 కేంద్రాల్లో ఏర్పాట్లు పరీక్ష రాసే విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి**

**హాజరుకానున్న విద్యార్థుల సంఖ్య 7,317**

**రాజన్న సిరిసిల్ల :** 14వ తేదీ శనివారం నుంచి పదో తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. జిల్లాలోని 34 పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. నిర్ణీత పరీక్ష సమయం తరువాత ఐదు నిమిషాలు వరకు విద్యార్థులను అనుమతిస్తారు.

**34 కేంద్రాల్లో పరీక్షలు..**

పదో తరగతి పరీక్షలకు మొత్తం 7317 మంది విద్యార్థులు హాజరుకానుండగా, బాలురు 3511, బాలికలు 3806 మంది పరీక్షలు రాయనున్నారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్ లు, తాగునీరు, టాయిలెట్స్, ట్యూబ్ లైట్స్ ఇతర సౌకర్యాలు కల్పించారు. జిల్లాలో 34 కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కుసుమ రామయ్య జడ్పీ హైస్కూల్ (బాయ్స్) సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ వెంకంపేట సిరిసిల్ల, సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పత్తిపాక వీధి సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ అంబేద్కర్ నగర్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) ఏ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (బాలికల) బీ వింగ్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ నెహ్రూనగర్, ప్రభుత్వ హైస్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) తంగళ్ళపల్లి, తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ సిరిసిల్ల, జడ్పీ హైస్కూల్ చందుర్తి, జడ్పీ హైస్కూల్ రుద్రంగి, జడ్పీ హైస్కూల్ (వొకేషనల్) ఇల్లంతకుంట, కేరళ మోడల్ స్కూల్ ఇల్లంతకుంట, జడ్పీ హైస్కూల్ గాలిపెల్లి, జడ్పీ హైస్కూల్ జిల్లెల, జడ్పీ హైస్కూల్ లింగన్నపేట్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేములవాడ, శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ వేములవాడ, గౌతం హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాలికల) వేములవాడ, కిడ్స్ కాన్వెంట్ హైస్కూల్ వేములవాడ, హంసిని డిజి హైస్కూల్ వేములవాడ, జడ్పీ హైస్కూల్ (బాయ్స్) గంభీరావుపేట్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ (బాలికల) గంభీరావుపేట్, జడ్పీ హైస్కూల్(బాయ్స్) ముస్తాబాద్, జడ్పీ హైస్కూల్(బాలికల) ముస్తాబాద్ (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట ఏ వింగ్, జడ్పీ హైస్కూల్ ఎల్లారెడ్డిపేట బీ వింగ్, జడ్పీ హైస్కూల్ వీర్నపల్లి (వొకేషనల్), టీఎస్ మోడల్ స్కూల్ కోనరావుపేట, సిరిసిల్ల (వొకేషనల్), జడ్పీ హైస్కూల్ ధర్మారం, జడ్పీ హైస్కూల్ బోయినపల్లి(వొకేషనల్), జడ్పీ హైస్కూల్ విలాసాగర్ ల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.×



**144 సెక్షన్ అమలు..**

పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు. × పర్యవేక్షణకు బృందాలు..పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. చీఫ్ సూపరింటెం డెంట్లు 34, డిపార్ట్ మెంటల్ అధికారులు 34, సిట్టింగ్ స్క్వాడ్ 34, ఫ్లయింగ్ స్క్వాడ్ రెండు టీంలు, అడిషనల్ డిపార్టుమెంటు ఆఫీసర్స్, స్టేట్ లెవెల్ అబ్జర్వర్స్, కస్టోడియన్ అధికారులను నియమించారు.

**ప్రశాంతంగా పరీక్షలు రాయాలి**

పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. ఎలాంటి ఒత్తిడి లేకుండా.. ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. పరీక్షల మధ్య విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. పరీక్షా సమయానికంటే ముందే చేరుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్, తెలిపారు

# తిమ్మాపూర్ మండలంలో చైన్ స్నాచింగ్ కేసు
# ఐదుగురు నిందితుల అరెస్ట్

**కరీంనగర్ :** తిమ్మాపూర్ మండల పరిధిలో సంచలనం సృష్టించిన ఆర్ఎంపి వైద్యుడిపై దాడి, చైన్ స్నాచింగ్ కేసును పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఈ నేరానికి పాల్పడిన ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి కారు, బంగారు గొలుసు మరియు నగదును స్వాధీనం చేసుకున్నారు.? వివరాలు:?గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన తమ్మనవేని కొమురయ్య ఆర్ఎంపిగా పనిచేస్తున్నారు. నిందితుల్లో నలుగురు స్థానిక ప్రాంతానికి చెందిన వారు కాగా, ఒకరు పెద్దపల్లి జిల్లాకు చెందిన వారు. వీళ్ల జల్సాలకు అలవాటు పడి, గతంలో అద్దెకు తీసుకున్న ఎర్టిగా కారు డ్యామేజీకి సంబంధించి యజమానికి చెల్లించాల్సిన 40,000 కోసం దొంగతనానికి పథకం వేశారు. ఒంటరిగా తిరిగే కొమురయ్య మెడలోని బంగారు గొలుసును లక్ష్యంగా చేసుకుని, మార్చి 11న కరీంనగర్‌లో ఒక స్విఫ్ట్ డిజైర్ కారును అద్దెకు తీసుకుని మాటు వేశారు.?ఘటన వివరాలు:?మార్చి 11న రాత్రి 11:30 గంటల సమయంలో కొమురయ్య నేదునూర్ నుండి తన మోటార్ సైకిల్‌పై వస్తుండగా,నిందితులు కారులో వెంబడించారు. నేదునూర్ శివారులోని మామిడి తోట వద్ద అతడిని అడ్డుకుని, కళ్ళలో కారం చల్లి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ఆయన మెడలోని తులం బంగారు గొలుసు మరియు 1,000 నగదు దోచుకుని పరారయ్యారు.?పోలీసుల దర్యాప్తు-అరెస్ట్:?ఈ ఘటనపై సిపి ఆదేశాల మేరకు ఏసిపి కరీంనగర్ రూరల్ పర్యవేక్షణలో తిమ్మాపూర్ సిఐ. మరియు సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం ఇందిరానగర్ క్రాస్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వచ్చిన స్విఫ్ట్ డిజైర్ కారును ఆపి తనిఖీ చేయగా ఐదుగురు నిందితులు పట్టుబడ్డారు. విచారణలో వారు నేరాన్ని అంగీకరించడమే కాకుండా, కోహెడ మండలంలో ఒక కరెంటు మోటారు దొంగతనం చేసినట్లు కూడా ఒప్పుకున్నారు. అరెస్టయిన నిందితులు:పెనుగొండ అబినైజర్ గుండ్లపల్లి,పంబాల నాగరాజు గుండ్లపల్లి,గుజ్జేటి మధువర్ధన్ బొట్లవనపర్తి- పెద్దపల్లి జిల్లా,మాచర్ల రామ్ చరణ్ గౌడ్ నుస్తులాపూర్, మరో బాల నిందితుడు,స్వాధీనం చేసుకున్న వస్తువులు: నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజైర్ కారు యా08-ఇఈ-3389?ఒక తులం బంగారు గొలుసు విలువ సుమారు రూ. 1,00,000?4 మొబైల్ ఫోన్లు 1,000 నగదు ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన ఏసిపి కరీంనగర్ రూరల్ విజయ కుమార్, తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, ఎల్.ఎం.డి. కాలనీ ఎస్.ఐ అన్వర్, మరియు కానిస్టేబుళ్లు రాఘవ, ఆకాష్, అనిల్ కుమార్‌లను సిపి ప్రత్యేకంగా అభినందించారు.







## రాజ్య పర్యటన లో "రాజు "... గేరు మార్చి, స్పీడ్ పెంచి..!!







-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గాన్ని నిర్మించడమే తన ధ్యేయమని ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. మడకశిర నియోజకవర్గంలో తాగునీటి సమస్యల పరిష్కారం కోసం తాను చేస్తున్న ప్రయత్నాలు, ఇప్పటి వరకు చేపట్టిన పలు కార్యక్రమాలు, వాటి ఫలితాలను తెలియజేశారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య ఉన్నా మడకశిర క్యాంపు కార్యాలయం, తన ఫోన్ నంబర్ 24గంటలూ అందుబాటులోనే ఉంటాయని.సమస్యను తక్షణమే తెలియజేయాలని సూచించారు. అధికారులు సైతం ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, వాటిని పరిష్కరించాలని, ఏవైనా ఇబ్బందికర పరిస్థితులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. బైకుపై ఒక సామాన్య వ్యక్తిలా వచ్చి, తమ మధ్య కూర్చుని సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, ఉంచితిఒక్కలుగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ సప్ప, క్లస్టర్ ఇంచార్జ్ బాలేపల్లి రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నకు నేస్తంగా ఉషశ్రీ...!!

**నాడు ఏడాదికి నేతన్న ఖాతా కు రూ,24 వేలు... నేడు ఖాతా ఖాళి, ఫ్రీ కరెంట్ హామీ కి టోపీ.**

**కాఫీ విత్ కేడర్ ప్రోగ్రాంలో... సోమందేపల్లి నేత కార్మికులతో మమేకం.**


**50 ఏళ్లు నిండిన నేత కార్మికులకు పెన్షన్ల ఊసే లేదు.**

**నేత కార్మికుల పక్షాన ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డ....మాజీ మంత్రి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్.**









**సోమందేపల్లి మార్చి 13 సీమ వార్త.** సోమందేపల్లి మేజర్ పంచాయతీలోని సప్తగిరి కాలనీ నందు కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంను నిర్వహించి, గ్రామ ప్రజలను పలకరించిన మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, ఉషశ్రీచరణ్. ఈ సందర్భంగా శుక్రవారం సోమందేపల్లి మండలం, సోమందేపల్లి మేజర్ పంచాయతీలోని సప్తగిరి కాలనీ నందు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రతి గడపకు వెళ్లి, జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాడని, ఎల్లప్పుడూ ప్రజలకు మంచి చేసే ఆలోచన ఉన్న జననాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు, నాడు జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు చేనేతల కోసం ఎంతో కృషిచేసి, నేతన్నలకు ప్రతి ఒక్కరికి ప్రతి ఏడాది 24 వేల రూపాయలు అందించామన్నారు, అంతేకాక 50 సంవత్సరాలు దాటిన అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి ప్రతి నెల నూతన పెన్షన్ అమలు చేసిన ఏకైక నాయకుడు జగనన్న అని అన్నారు, ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను తీవ్రంగా అన్యాయం చేశారని, ప్రతి ఒక్కరికి వివరిస్తున్న రాష్ట్ర మాజీ మంత్రి,జిల్లా వైయస్ఆర్ సీపీ అధ్యక్షురాలు కె.వి.ఉషశ్రీచరణ్.ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, వైసీపీ కార్యకర్తలు, సోమందేపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL 2013/54348 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881